


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 87 | మంగళవారం 18 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 87 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 18 TUESDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


## మరణశిక్షపై తొలిసారిగా స్పందించిన షేక్ హసీనా

**బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష**

**ఇది పక్షపాతంతో కూడిన రాజకీయ కుట్ర అని విమర్శించిన హసీనా**

**అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు సిద్ధమంటూ సవాల్**



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తూ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) కాసేపటి క్రితం సంచలన తీర్పు వెలువరించింది. గతేడాది జులైలో జరిగిన ప్రదర్శనల సందర్భంగా మానవతా వ్యతిరేక నేరాలకు పాల్పడ్డారని నిర్ధారిస్తూ ఈ శిక్ష ఖరారు చేసింది. అయితే, ఈ తీర్పును షేక్ హసీనా తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా పక్షపాతంతో కూడిన, రాజకీయ ప్రేరేపిత తీర్పు అని ఆమె అభివర్ణించారు. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'రిగ్డ్ ట్రిబ్యునల్' ఈ తీర్పు ఇచ్చిందని హసీనా ఆరోపించారు. ఈ మేరకు ఐఏఎన్ఎస్ తన కథనంలో వెల్లడించింది. "ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని ఈ ప్రభుత్వంలోని కొందరు తీవ్రవాదులు, నన్ను, నా పార్టీ అవామీ లీగ్‌ను రాజకీయంగా అంతం చేయాలనే దురుద్దేశంతోనే ఈ కుట్ర పన్నారని" ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూనస్ పాలనలో దేశంలో ప్రజా సేవలు కుప్పకూలాయని, శాంతిభద్రతలు క్షీణించాయని ఆమె విమర్శించారు. గతేడాది జరిగిన ఆందోళనల్లో ఇరువర్గాల మరణాల పట్ల తాను విచారం వ్యక్తం చేస్తున్నానని, అయితే నిరసనకారులను చంపమని తాను గానీ, తన పార్టీ నేతలు గానీ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హసీనా స్పష్టం చేశారు. తనపై మోపిన ఆరోపణలను సరైన న్యాయస్థానం ముందు ఎదుర్కోవడానికి తాను భయపడనని తెలిపారు. ఈ కేసును హేగ్‌లోని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) ముందు విచారణ జరపాలని తాను తాత్కాలిక ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నానని, అక్కడ తాను నిర్దోషిగా బయటకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఐసీసీ విచారణ జరిపితే తమ మానవ హక్కుల ఉల్లంఘనలు బయటపడతాయనే భయంతోనే తాత్కా లిక ప్రభుత్వం తన సవాల్‌ను స్వీకరించడం లేదని ఆమె ఆరోపించారు.

## సౌదీ రోడ్డు ప్రమాదంలో 45 మంది మృతి... మృతులంతా హైదరాబాదీలేనని హజ్ కమిటీ ప్రకటన

న్యూఢిల్లీ : సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాద్ వాసులు మరణించినట్లు తెలంగాణ హజ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లిన వీరి ప్రయాణం విషాదాంతంగా ముగిసింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉండటం అందరినీ తీవ్రంగా కలచివేస్తోంది. ఈ దుర్ఘటనతో హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా మృతుల కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంది.

**ప్రమాదం జరిగిందిలా...!**

సోమవారం తెల్లవారుజామున మక్కాలో ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని, మదీనా నగరానికి బస్సులో బయలుదేరారు. మదీనా నగరానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండగా, వీరు ప్రయాణిస్తున్న బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఓ డీజిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. ఈ భయానక ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 45 మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని హజ్ కమిటీ అధికారులు తమ ప్రకటనలో వివరించారు.



**ఒకే కుటుంబంలో తీరని శోకం**

ఈ ప్రమాదంలో మరణించిన వారిలో 18 మంది హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం ఈ విషాద తీవ్రతను రెట్టింపు చేసింది. రిటైర్డ్ రైల్వే ఉద్యోగి అయిన నజీరుద్దీన్, తన కుటుంబ సభ్యులందరితో కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ యాత్రకు వెళ్లారు. మక్కాలో ప్రార్థనలు ముగించుకుని మదీనాకు వెళ్లే మార్గమధ్యంలో వారి కుటుంబంపై విధి ఇలా పగబట్టింది. ఒకేసారి కుటుంబంలోని 18 మందిని కోల్పోవడంతో వారి బంధువులు, స్థానికులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**అధికారుల స్పందన, దర్యాప్తు**


ఈ యాత్రను హైదరాబాద్‌కు చెందిన నాలుగు ట్రావెల్ ఏజెన్సీలు నవంబర్ 9వ తేదీన ఏర్పాటు చేశాయి. ప్రమాద వార్త తెలియగానే సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. సౌదీ అధికారులు ఈ ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ విషాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహాలను వీలైనంత త్వరగా హైదరాబాద్‌కు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒకే నగరం నుంచి, ముఖ్యంగా ఒకే కుటుంబం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం హైదరాబాద్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది.

## ఆ సమయమే కీలకం, సామాన్యులకు దర్శనం పై టీటీడీ కీలక నిర్ణయం..!



అమరావతి: తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణం గా టీటీడీ నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే భక్తుల ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ చేస్తోంది. కాగా.. ఈ ఏడాది వైకుంఠ ఏకాదశి.. నూతన సంవత్సరం వరుసగా ఉండటంతో.. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని టీటీడీ అంచనా వేస్తోంది. సేవల పెంపుతో పాటుగా.. ఈ రద్దీ సమయం లో భక్తుల దర్శనాల పైన కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా టీటీడీ బోర్డు అత్యవసర సమావేశానికి నిర్ణయించారు. టీటీడీ పాలక మండలి బోర్డు రేపు (మంగళవారం) అత్యవసరంగా సమావేశం కానుంది. ఇప్పటికే వైకుంఠ ఏకాదశి పది రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. కాగా, వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ వేళ తిరుపతిలో చోటు చేసుకున్న తొక్కిసలాట కారణంగా ప్రాణ నష్టం జరిగింది. దీంతో, గతంలో నిర్వహించిన విధంగా వైకుంఠ ఏకాదశి రెండు రోజులకే పరిమితం చేయాలని పలువురు స్వామీజీలు టీటీడీని కోరారు. ఇదే అంశం పైన గత పాలక వర్గం సమావేశం లో చర్చించిన సభ్యులు.. పది రోజుల పాటు కొనసాగించాలని నిర్ణయించారు. అయితే, గత అనుభవాల కారణంగా ఆఫ్ లైన్ లేదా ఆన్ లైన్ లో టికెట్ల జారీకి ఏ విధంగా అమలు చేయాలనేది డిసైడ్ కాలేదు. దీని పైన పాలక మండలిలోని కొందరి సభ్యులతో సబ్ కమిటీ నియమించారు. ఈ కమిటీ రేపు జరిగే బోర్డు సమావేశంలో తమ ప్రతిపాదనలను అందించనుంది. ఈ ఏడాది డిసెంబర్ 30, 31 తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి నిర్వహించనున్నారు. ఆ రెండు రోజులు వీఐపీల నుంచి సాధారణ భక్తుల వరకు పెద్ద సంఖ్యలో తిరుమలకు తరలి వస్తారు. ఈ రద్దీకి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యల పైన ఈ ప్రత్యేక బోర్డు సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటారు. ఆఫ్ లైన్ - ఆన్ లైన్ విధానంలో టికెట్ల జారీ పైన నిర్ణయం వెల్లడి ంచనున్నారు. రద్దీని నియంత్రించేందుకు ఆన్ లైన్ లో టికెట్ల జారీ చేయాలనే సూచనలు ఉన్నాయి. కాగా, వెయ్యి వరకు ఆఫ్ లైన్ లోనూ ఇవ్వాలనే ప్రతిపాదన రావటంతో.. ఈ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోను న్నారు. అదే విధంగా పది రోజుల పాటు శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం కొనసాగనుంది. ఇదే సమయంలో కొత్త సంవత్సరం కావటంతో మరింత రద్దీ పెరుగుతుందని భావిస్తున్నారు. దీంతో, ఈ రద్దీ రోజుల్లో వీఐపీల నియ ంత్రణ... సాధారణ భక్తులకు దర్శనంలో ఇబ్బం దులు లేకుండాబోర్డు భేటీలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.

## పార్టీ ఫిరాయింపుల పిటిషన్లు... స్పీకర్‌కు సుప్రీంకోర్టు కొత్త డెడ్‌లైన్



న్యూఢిల్లీ : పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు మరో నాలుగు వారాల గడువు ఇచ్చింది. ఈలోగా తుది నిర్ణయాన్ని ప్రకటించాలని ధర్మాసనం స్పష్టంగా ఆదేశించింది. గతంలో జులై 31వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ, స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంటూ బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయని స్పీకర్‌పై చర్యలు తీసుకోవాలని, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తన పిటిషన్లలో కోరింది. అయితే, బీఆర్ఎస్ పిటిషన్లు వేయడానికి ముందే స్పీకర్ కూడా సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారమే అనర్హత ప్రక్రియను ప్రారంభించానని, అయితే నిర్ణయం తీసుకోవడానికి మరికొంత సమయం అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇవాళ ఈ పిటిషన్లపై విచారణ జరిపిన ధర్మాసనం, ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుంది. స్పీకర్‌కు చివరి అవకాశంగా నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను కూడా నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## అలా చేస్తే పాకిస్థాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది: భారత్ హెచ్చరిక




న్యూఢిల్లీ : భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్న ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగిస్తే పాకిస్థాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. ఉగ్రవాదులను, వారికి మద్దతిచ్చే వారిని భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఉగ్ర ముఠాలను ఎగదోయడం మానకపోతే పాకిస్థాన్ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల పురోగతి, శ్రేయస్సుపై దృష్టి పెడుతుందని అన్నారు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే, దీటుగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కు ఇప్పటికే ఆపరేషన్ సిందూర్ ద్వారా 88 గంటల ట్రైలర్ చూపించామని, ఇకపై పూర్తి సినిమా చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ఉగ్రవాద స్థావరాల ఉనికి గురించి ప్రపంచానికి ఆధారాలను అందించినట్లు తెలిపారు. చర్చలు, ఉగ్రవాదం ఎన్నటికీ కలిసి సాగవని, రక్తం, నీరు కలిసి ప్రవహించబోవని పాకిస్థాన్‌కు మరోసారి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. బ్లాక్‌మెయిళ్లకు పాల్పడే పరిస్థితుల్లో భారత్ లేదని, శత్రువులను ఎదుర్కోవడానికి దేశంలోని నేతలంతా ఏకతాటిపై పనిచేస్తున్నారని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్‌లో పరిస్థితి మెరుగుపడినట్లు చెప్పారు. చైనాతో సంబంధాలపై కూడా ఉపేంద్ర ద్వివేది స్పందించారు. ఇంతకుముందుతో పోలిస్తే చైనాతో సంబంధాలు బలపడుతున్నాయని అన్నారు. సరిహద్దుల నిర్వహణపై తాజాగా ఇరుదేశాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయని అన్నారు. సైనిక, దౌత్య మార్గాల్లో లోతైన చర్చలు జరిపేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత పరిస్థితులు కొనసాగించేందుకు ఇరుదేశాలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్... సజ్జనార్‌కు పవన్ కల్యాణ్ అభినందనలు

- **ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడిని అరెస్ట్ చేయడంపై పవన్ కల్యాణ్ స్పందన**
- **పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందని ఆందోళన**
- **బెట్టింగ్, పొంజీ స్కీమ్‌లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ చర్యలనూ కొనియాడిన పవన్**
- **ఈ చర్యలు భారత సినీ పరిశ్రమకు మేలు చేస్తాయని వ్యాఖ్య**



అమరావతి: ప్రముఖ పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం టీవీ' నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు. "సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీసజ్జనార్ కు అభినందనలు తెలియచేస్తున్నాను. బెట్టింగ్ మాఫియా, పొంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటి వల్ల ప్రజలు ఏ విధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో సజ్జనార్ చైతన్యపరుస్తున్నారు. ఆయనతో ఓ సందర్భంలో సమావేశమైనప్పుడు పొంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏ విధంగా మోసానికి గురై నష్టపోతున్నారో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్ ను నియంత్రిం చేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయి" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారించి బాధ్యతలకు న్యాయం చేయాలి





బాపట్ల,నవంబర్ 17(రాయల్ జర్నలిజర్) బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ బి. ఉమామ హేశ్వర్‌పి జిఆర్ఎస్ కార్యక్ర మంలో వచ్చే ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారణ చేసి నిర్ణీత కాలపరిమి తిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారణ జరిపి నిర్ణీత కాలవ్యవధిలో అర్జీలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా పరిష్కరించాలన్నారు. అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించని పోలీస్ అధికారులపై శాఖ పరమైన చర్యలకు ఉపక్రమిస్తామని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు.ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థికపరమైన అంశాలు మరియు ఇతర పలు సమస్యలతో మొత్తం 63 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు బాపట్ల డిఎస్పీ జి. రామాంజనేయులు , ఎస్‌బి-2 ఇన్స్పెక్టర్ ఎమ్. రాంబాబు , పిజిఆర్ఎస్ సెల్ ఉమెన్ ఎస్సై లక్ష్మీరాజ్యం మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి రైతులను ఆదుకోండి

- ఏ.పి.చంద్రబాబు రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారు
- జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- పల్ప్ పరిశ్రమల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా
- మామిడి పండ్ల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- బ్యాంకు ఖాతాలో 147 కోట్ల రూపాయల జమ
- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




చిత్తూరు,నవంబరు 17(రాయల్ జర్నలిజర్) మామిడి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి,..చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మామిడి పండ్ల పరిశ్రమల యజమానులకు సూచించారు. మామిడి రైతులకు చెల్లించవలసిన బకాయిల విషయంలో అలసత్వం వద్దన్నారాయన.చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగిన మామిడి పండ్ల పరిశ్రమల యజమానుల సమీక్షా సమావేశానికి చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు.కే జి మామిడి కి రూ.4 మద్దతు ధర ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలో మామిడి పంటను పండించిన రైతులకు ప్రభుత్వం 4 రూపాయలు సబ్సిడీ మేర 183 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు.ఇందులో భాగంగా జిల్లాలో పరిస్థితులను వ్యవసాయ శాఖ మంత్రి పర్యవేక్షించగా, క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ రైతులతో పలు దఫాలుగా చర్చలు జరిపారన్నారు. తాను కూడా జిల్లా యంత్రాంగంతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నానన్నారు. గతంలో మామిడి పంట దిగుబడి అధికంగా ఉండడంతో డిమాండ్ తగ్గి రైతులకు ఆశించిన ధర రాలేదన్నారు. ధర లేని కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో గిట్టుబాటు ధరగా రాష్ట్ర ప్రభుత్వం కేజి మామిడికి రూ.4 మద్దతు ధర ప్రకటించగా, ప్రొసెసింగ్ యూనిట్లు రూ.8 చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు చిత్తూరు జిల్లాలోని రైతులకు 31,929 మంది రైతులకు కే.జి మామిడికి రూ.4 సబ్సిడీ చొప్పున మొత్తం రూ.146.84 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. ప్రొసెసింగ్ యూనిట్లు రైతుల క్షేమాన్ని గుర్తుంచుకుని, వారి పట్ల ధాతృత్వంతో ధరలు చెల్లించాలన్నారు. ప్రోత్సాహకాలు, వసతులు కల్పించి పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం శర వేగంగా ముందడుగు వేస్తున్నదన్నారు. జిల్లాలో గుజ్జు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, విద్యుత్ ఛార్జీ సమస్యలు, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన మద్ధతు ధర విషయంలో నిర్ణీత సమయంను నిర్దేశించుకుని ముందుకు వెళ్ళాల్సిందిగా మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యంకు సూచించారు.చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ గుజ్జు పరిశ్రమ రైతుల ఉత్పత్తుల పై ఆధారపడి ఉందని, రైతులు సైతం పరిశ్రమల పై ఆధార పడి ఉన్నారన్నారు. గుజ్జు పరిశ్రమలు, మామిడి రైతులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మామిడి రైతుల ఇబ్బందుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రూ.4 సబ్సిడీ ప్రకటించి. పరిశ్రమల నుంచి ఎంత ధర రైతులకు పరిశ్రమ యజమానులు చెల్లిస్తారో.. సమగ్రంగా వివరణ ఇవ్వాలని పల్ప్ పరిశ్రమల ప్రతినిధులను ఆయన కోరారు, ప్రభుత్వం సబ్సిడీ నాలుగు రూపాయలు మంజూరు చేసిందని...గుజ్జు పరిశ్రమలు మద్ధతు ధరలు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నదన్నారు. మద్ధతు ధరలు చెల్లించడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో పరిశ్రమలు చెల్లించవలసిన మనీ వివరాలను ధరను వీలైనంత త్వరగా జిల్లా కలెక్టర్ కుప్రతిపాదించాలన్నారు. రైతు కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ధరలు సూచించాలన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో 2.40 లక్షల మెట్రిక్ ల మామిడిని జూన్, జూలై మాసాలలో రైతుల నుండి గుజ్జు పరిశ్రమలకు సమీకరించడం జరిగిందన్నారు. జూలై నెల మధ్యలో మామిడి మార్కెట్ లో ధర పెరిగి రైతులకు మంచి ధరలు వచ్చాయన్నారు. జిల్లాలో కొన్ని గుజ్జు పరిశ్రమలు రైతులకు చెల్లిస్తున్న మద్ధతు ధరలు తమిళనాడు కృష్ణగిరిలో చెల్లిస్తున్న దానికంటే తక్కువగా ఉండడం గమనార్హం అన్నారు. మద్ధతు ధర విషయంలో గుజ్జు పరిశ్రమలు, రైతులు పరస్పర సహకారంతో మాత్రమే అభివృద్ధి చెందాలన్నారు. పల్ప్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ యూరోపియన్ దేశాలలో దిగుమతి సుంకాలు ఎక్కువ అవ్వడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని నిస్సహాయత వ్యక్తం చేశారు. మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జిఎస్టిని తగ్గించాలి, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతినిధులు వివరించారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి, పల్ప్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తత మహోత్సవాలు



బాపట్ల,నవంబరు 17(రాయల్ జర్నలిజర్) పిల్లల దత్తత ప్రక్రియ చట్టబద్ధంగానే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మిషన్ వాత్సల్య పథకంపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన గోడపత్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్లో విడుదల చేశారు.మిషన్ వాత్సల్య పథకం కింద దత్తత ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రతి నవంబర్ మాసంలో దత్తత మాసోత్సవాలు జరుగుతాయన్నారు. గతంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా దత్తత నిర్వహిస్తుండగా, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడిచే కారా ద్వారా ఈ ప్రక్రియ సాగుతుందన్నారు. చెత్త కుండీలు, చెత్త కుప్పలు, కాల్వలు, చిల్ల చెట్ల వద్ద పడవేసిన అనాధ శిశువులను శిశు గృహంలో ఆశ్రయం కల్పిస్తున్నట్లు చెప్పారు. వారిని దత్తత ఇవ్వడానికి కారా ద్వారా ప్రక్రియ చేపడతామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల తాకిడితో పోటెత్తిన చందోలు శివాలయం



పిట్టలవానిపాలెం,నవంబరు 17(రాయల్ జర్నలిజర్) బాపట్ల జిల్లా లో పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామములో ప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానములో కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడం మూల ంగా భక్తులు తెల్లవారుజామునండి క్యూ కట్టి ప్రత్యేక అర్చనలు అభిషే కాలు జరిపించుకున్నారు. ఆలయ ఆవరణలో కార్తీకదీపములు వెలి గించి ఆలయ ప్రదక్షిణలు చేశారు ఆలయ అర్చక స్వామి దండిభట్ల శ్రీనివాసా శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిపించి భక్తులకు తీర్థప్రసాద వినియోగాలు చేశారని ధర్మకర్తల మండలి చైర్మన్ పరిమి రామకృష్ణ సాయిబాబు ,సభ్యులు ఎండూరు సాయి గుప్తా ఆలయ ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటన తెలియజేశారు.

# విజయాన్ని సాధించాలంటే ముందుగా వైఫల్యాన్ని అంగీకరించాలి





బాపట్ల,నవంబరు 17(రాయల్ జర్నలిజర్) విజయాన్ని సాధించాలంటే ముందుగా వైఫల్యాన్ని అంగీకరించడం నేర్చుకోవాలని, వైఫల్యాన్ని అనుభవించిననాడే విజయం యొక్క విలువ తెలుస్తుందని నల్గొండ జిల్లా అటవీ శాఖ ఐ.ఎఫ్.ఎస్.అధికారి, 2005 సంవత్సరం బ్యాచ్ కి చెందిన బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి పి. రాజశేఖర్ అన్నారు. దీక్షారంభ్-2025 7వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన నూతన విద్యార్థులతో మమేకమౌతూ విద్యార్థి యొక్క విజయ ప్రయాణంలో గురువులు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల పాత్ర ఎంతో ముఖ్యమైనవన్నారు. విద్యార్థులకు ప్రస్తుతం కనిపిస్తున్న ధ్యాన లోప సమస్య గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ పుస్తక పఠనం ధ్యాన శక్తిని పెంచి ఒత్తిడిని తగ్గిస్తుందని, మొబైల్ ఫోన్ల వినియోగంపట్ల అప్రమత్తంగా ఉండాలని, డోపమైన్ డైటింగ్ ను పాటించాలని సూచించారు. విద్యార్థులు పరస్పర అవగాహనతో మెలగాలని,కళాశాల అంటే కేవలం భవనాలు కాదాని, అధ్యాపకలు, సిబ్బంది, మెస్ వర్కర్లు కలసి నిర్మించే కుటుంబ వ్యవస్థ వంటిదని, విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, మానసికంగా సంసిద్ధులై నమ్మకంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డా.పి. ప్రసూన రాణి, డా. టి. మధుమతి , ఓ ఏ.ఎం. డా. లాల్ అహమద్ మొహమ్మద్, ఓ.ఎస్.ఏ. డా. ఎం. శ్రీరేఖ, అడిషనల్ ఓ ఏ.ఎం. డా. ఎం.సంధ్య, డా. కె.చంద్రశేఖ ర్, డా. వి. సీతా రాంబాబు బోధన మరియు బోధనేతర సిబ్బంది, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు. నూతన విద్యార్థుల మానసిక




# పద్ధతి మార్చుకోండి... సమస్యల పట్ల దృష్టి సారించండి: పి.జి.ఆర్.ఎస్‌కు 247 అర్జీలు



గుంటూరు,నవంబరు 17(రాయల్ జర్నలిజర్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో స్వీకరిస్తున్న అర్జీల పట్ల పూర్తి స్థాయి శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలితో కలసి పి.జి.ఆర్.ఎస్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్‌కు ప్రభుత్వం అత్యంత అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అర్జీలు అందజేస్తారని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి సమస్యను నిశితంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని, అయితే కొంత మంది అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధ వహిస్తున్నట్లు కనిపించడం లేదని, అటువంటి వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని సార్లు క్రింది స్థాయి సిబ్బంది పర్యవేక్షణ కనిపిస్తుందని, సరైన సమాచారం ఇవ్వడం లేదని, సమస్య కొనసాగుతోందని పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చి అర్జీలు అందజేస్తున్న ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలని ఆదేశించారు. పద్ధతులు మార్చు కోవాలని, స్వయంగా పర్యవేక్షణ చేయాలని ... సమస్యల పరిష్కారం పట్ల దృష్టి సారించి పరిష్కారం చేయాలని లేదా దాని పరిస్థితి స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. పి.జి.ఆర్.ఎస్ కు 247 అర్జీలు అందాయి.ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరు గ్రామానికి చెందిన దాసరి లలిత కుమారి ఉద్యోగ నిమిత్తం కువైట్ వెళ్లి మూడు సంవత్సరాల తర్వాత వచ్చానని, ఆమె ఇంటిని బాబాయ్ ఆక్రమించుకొని విద్యుత్ బిల్లు, ఇంటి పన్ను మార్పు చేసుకున్నారని ఇల్లు ఖాళీ చేయటం లేదని, ఆరు సంవత్సరాలుగా న్యాయం చేయాలని అధికారులు చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు.గుంటూరు వేళంగినగర్ కు చెందిన సునీత తన ఇంటి పక్కన ఉన్న అమ్మమ్మకు చెందిన స్థలాన్ని పక్కింటి వాళ్ళు ఆక్రమించుకున్నారని, 10 సంవత్సరా లుగా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు.పెదనందిపాడు కు చెందిన పంతంగాని సాంసన్ తనకు చెందిన రెండు ఎకరాల పొలాన్ని 2007లో ఆక్రమించుకున్నారని, అప్పటి నుంచి న్యాయం చేయాలని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు. గుంటూరు కి చెందిన సంతోషమ్మ , మేరీ, సుగుణమ్మ అక్కా చెల్లెళ్ళు తమ తండ్రి ఆస్తిగా ఇచ్చిన స్థలాన్ని అన్న మరో అక్క ఇద్దరు కలిసి తిరిగి తీసుకోవడానికి ఇబ్బందులు పెడుతున్నారని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు. గుంటూరులో నిలిచిపోయిన అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేసి భవనాన్ని ప్రారంభించాలని, ఇటీవల మొంథా తుఫానులో పంటల నష్టపోయిన కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందించాలని వివిధ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కు అర్జీలు అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లు గంగరాజు, లక్ష్మీ కుమారి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, ముఖ్య ప్రణాళిక అధికారి శేష శ్రీ జిల్లా



ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి జె.పద్మ తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం 18 - 11 - 2025
18 TUESDAY NOVEMBER 2025
రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# సదరం స్లాట్ బుకింగ్ వల్ల దూర ప్రాంతాల వారి అవస్థలు



ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం ప్రభుత్వ వైద్యశాల లో నిర్వహించిన సదరం క్యాంపులో లబ్దిదారులు ఆవేదన వ్యక్తంచేశారు.విజయవాడ,ఇబ్రహీంపట్నం జిల్లాలో సుదూర ప్రాంతాల నుండి అంగవైకల్యం గల లబ్దిదారులు సదరం స్లాట్ బుకింగ్ చేసుకుంటుంటే జగ్గయ్యపేట పట్టణ ప్రభుత్వ వైద్యశాలకి చూపించడంతో సదరం సర్టిఫికెట్ కోసం జగ్గయ్యపేటకి బుకింగ్ చేసుకోవడం జరిగిందని బాదితులు ఆవేదన వ్యక్తంచేశారు.దీనితో లబ్దిదారులలో కొందరు నడవలేని వారు,వారి తాలూకా బందువులు సైతం సదరం సర్టిఫికెట్ క్యాంపుకి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడామన్నారు.ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ స్లాట్ బుకింగ్ కోసం వారి వారి నియోజకవర్గంలో గల ప్రభుత్వ వైద్యశాల లో మానవత్వం తో ప్రభుత్వ పెద్దలు ఆలోచించి కేటాయించాలని వారు మీడియాకి తెలియజేశారు.సదరం స్లాట్ బుకింగ్ అంగవైకల్యం గల వారిని వైద్య పరీక్షలు డా ఏ హరిష్ నిర్వహించారు.

# డీజీ లక్ష్మీ సెంటర్ ప్రారంభం -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య



**నందిగామ**

నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ నందు మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీజీ లక్ష్మీ సెంటర్‌ను సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య లంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధికి మరియు స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు మెప్మా చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. డీజీ లక్ష్మీ సెంటర్ ద్వారా మహిళలకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణలు, ఆర్థిక సాయం, వనరుల సమన్వయం వంటి సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని వెల్లడించారు. మహిళలు శ్రమిస్తే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తుందని తంగిరాల సౌమ్య .కార్యక్రమంలో చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలు మున్సిపల్ అధికారులు, మెప్మా ప్రాజెక్టు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి కలెక్టర్ నాగరాణి

భీమవరం 17 నవంబర్

పశ్చిమగోదావరి జిల్లా స్థానిక కలెక్టరేట్ లో సోమవారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరావు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతృప్తిచెందేలా సమస్యలను పరిష్కరించినపుడే ప్రభుత్వ అధికారులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఏ విధంగా జరిగిందో ఐ వి ఆర్ ఎస్ ద్వారా ఫిర్యాదుదారులతో మాట్లాడిన సందర్భంలో లబ్ధిదారులు స్పందన సంతృప్తికరంగా లేదని వ్యక్తం చేయడం జరిగిందన్నారు. కావున అధికారులు లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి సమస్యల పరిష్కారంలో లబ్ధిదారులు సంతృప్తి పడే విధంగా పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రగతి మన జిల్లా దిగువ స్థానంలో ఉందని, అధికారులు బాధ్యతాయుతంగా క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసి మన జల్లాను మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు ఎంతో కష్టపడి క్షేత్రస్థాయిలో అమలు చేయడం జరుగుతోందని సంబంధిత కార్యక్రమాలను వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత మీపై ఉందన్నారు. మీరు చేసిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను, సమాచారాన్ని మీడియా ప్రతినిధులకు చేరేలా చర్యలు తీసుకోవాల న్నారు.జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 162 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. వాటిలో కొన్ని అర్జీలు ఈ విధంగా ఉన్నాయి.-



పెంటపాడు మండలం ముదునూరు గ్రామానికి చెందిన కొత్త బాలమణి అర్జీ సమర్పిస్తూ తాను పుట్టుకతో అందురాలునని ప్రస్తుతం 6 వేల రూపాయలు పెన్షన్ పొందుతున్నానని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా 15 వేల రూపాయల పెన్షన్ మంజూరు చేస్తూ రేషన్ కార్డుపై 30 కేజీలు బియ్యం ఇప్పించాలని కోరారు.-ఆచంట మండలం, శేషమ్మ చెరువుకు చెందిన మనే సుభద్ర అర్జీ సమర్పిస్తూ, తన వ్యవసాయ భూమి సరిహద్దు రైతులు రొయ్యలు చెరువు సాగు ద్వారా నా పంట భూమికి నష్టం జరుగుతోందని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

- అత్తిలి మండలం, అత్తిలి గ్రామానికి చెందిన మధ్యాహ్నపు జ్యోతి అర్జీ సమర్పిస్తూ, తన భర్త 2024 లో చనిపోయారని, కుటుంబ పోషణ కష్టంగా ఉందని ఆర్థికంగా పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దయచేసి వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరారు.
- పాలకొల్లు మండలం వెలివెలి పెదపేటకు చెందిన పిడకల నాగరాజు అర్జీని సమర్పిస్తూ, మా గ్రామంలో లంకపల్లి కొండయ్యకు చెందిన 53 సెంట్లు, పెదపేటలో 2.62 సెంట్లులలో అనధికార లేఔట్ వేసి అమ్ముతున్నారని ఈ విషయంపై వీఆర్వో, సర్పంచులకు పలుమార్లు సమాచారం ఇచ్చిన పట్టించుకోలేదని ఈ అనధికార లేఔట్ లపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.
- భీమవరం మండలం అనా కోడేరు శివారు పల్లెపాలెం చెందిన దుర్గా భవాని అర్జీని సమర్పిస్తూ, తాను పిడబ్ల్యూడి పోరంబోకు స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్నానని అధికారులు తక్షణమే ఇల్లు ఖాళీ చేయమంటున్నారని తనకు ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు.

-ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామానికి చెందిన కొటికలపూడి సత్యనారాయణ అర్జీ సమర్పిస్తూ, గాంధీనగర్ 2వ వీధిలో రోడ్డుపైకి అదనపు నిర్మాణాలు కడుతున్నారని, రోడ్డు చాలా ఇరుకుగా ఉందని సర్వే చేయించి రోడ్డు ప్రక్కన ఆక్రమణలు తొలగించాలని కోరారు.

-ఇరగవరం మండలం కావలిపురం గ్రామానికి చెందిన దోమ్మిశెట్టి లక్ష్మి తాను బ్రెస్ట్ క్యాన్సర్ తో బాధపడుతున్నానని, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నానని వికలాంగు పింఛన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.ఈ సమావేశంలో వివిధ శాఖ జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో సొంత స్థలం కలిగిన అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ గృహం మంజూరుకు త్వరపడాలి

17 నవంబర్

సోమవారం భీమవరం కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం ద్వారా మంజూరు చేయనున్న గృహాలపై సంబంధిత అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇల్లు లేని పేద వర్గాల వారికి ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ్ యోజన పథకం ద్వారా గృహం మంజూరు చేయడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు నవంబర్ 30 లోపుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 408 గ్రామ పంచాయతీలలో 429 మంది సర్వేయర్ల ద్వారా సర్వే రిజిస్ట్రేషన్లు జరుగుచున్నవని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు




కేవలం 414 గృహములకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 30 వరకు మాత్రమే సర్వే జరుగుతు ందని, సొంత గృహం లేని అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. దీనిపై పంచాయతీ సెక్రెటరీ గ్రామాలలో టా%శీ%.. టా%శీ% వేయించి సొంత స్థలం కలిగి సొంత గృహం లేని ప్రతి లబ్ధిదారులు వారి పేరు రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పూర్వీకుల ఆస్తికి సంబంధించి లబ్ధిదారుల పేరున స్థలము రిజిస్ట్రేషన్ పత్రము లేనిచో ఆస్తి వివరాలను పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చర్యలు తీసుకోవాల్సిందిగా తహసిల్దార్లను ఆదేశించడం జరిగింది. ఎన్.ఆర్.జి.ఎస్ పథకంలో జాబ్ కార్డు లేని వారికి వెంటనే జాబ్ కార్డు మంజూరు అయ్యేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి. పిచ్చయ్య, తదితరులు పాల్గొనగా, వివిధ మండ లాల నుండి తహసిల్దార్ లు, ఎంపీడీవోలు వర్చువల్ గా పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తా కాలర్ ఎగరేసేలా పార్టీ కమిటీల నిర్మాణం

మచిలీపట్నం :దేశంలో కార్యకర్తల బలంతో నడిచే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం పట్టణ, రూరల్ అధ్యక్షులు, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. మచిలీపట్నం బస్టాండ్ ఎదురుగా గల ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ రావుతో కలిసి నివాళు లర్పించారు. అరంతరం పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పట్టణ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, రూరల్ మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామస్థాయిలో ఉన్న కమిటీలు 43 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీని కాపాడుకుంటూ వచ్చాయి. ఇప్పుడు బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకుంటున్నాం. సూర్యచంద్రులు ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది. నియోజకవర్గంలోని 34 పంచాయతీలకు, 54 డివిజన్లకు కమిటీలు ఏర్పాటు చేసుకున్నాం. అనుబంధ కమిటీలు ఏర్పాటు చేసుకున్నాం. మొన్నటి ఎన్నికల్లో క్లస్టర్ వ్యవస్థ పనితీరు అత్యంత అద్భుతం. గత ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజార్టీ రావడంలో నియోజకవర్గ స్థాయి క్లస్టర్ కమిటీలే అత్యంత కీలకం. ఇదే వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసుకుంటున్నాం. పని చేసిన ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు వెళ్దాం. జనసేన, బీజేపీ నాయకులతో సమన్వయం చేసుకుందాం. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించాలి. పార్టీని ప్రభుత్వాన్ని అనుసంధానం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలి. వీలైనంత త్వరగా 1.60 ఎకరాల్లో పార్టీ కార్యాలయాన్ని కూడా నిర్మించుకోబోతున్నాం. ఇది మన పార్టీ. ఇది మన గర్వం.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 43 సంవత్సరాల క్రితం తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడడమే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ పార్టీని ప్రారంభించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీ ఇంత పటిష్టంగా నిలవడానికి కారణం కార్యకర్తలు మాత్రమేనన్నారు. అప్పటి వరకు ఢిల్లీ పెద్దల పెత్తనంతో రోజుకో ముఖ్యమంత్రిని మార్చే పరిస్థితిని మార్చారు. 9 నెలల్లోనే కనీ వినీ ఎరుగని రీతిలో అధికారంలోకి తీసుకొచ్చారు. దేశంలోనే తొలిసారిగా సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారు. కిలో బియ్యం రూ.2కే, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, మహిళలకు ఆస్తి హక్కు వంటి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. అలాంటి సమయంలో కొంత మంది దుష్టశక్తులు ఎన్టీఆర్ పక్కన చేరి పార్టీని చీల్చేందుకు ప్రయత్నించినప్పటికీ..



చంద్రబాబు నాయకత్వంలో పార్టీని కాపాడుకున్నాం. విద్యుత్, ఐటీ, సాగునీటి రంగ ప్రాజెక్టులు లాంటి అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. కానీ చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా 2004లో అధికారం కోల్పోయాం. అదే సమయంలో పార్టీని భూస్థాపితం చేయాలని రాష్ట్రాన్ని చీల్చారు. కానీ కార్యకర్తల బలంతో 2014లో గ్రాండ్ కంబ్యాక్ ఇచ్చాం. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చారు. ముఖ్యమంత్రి కూర్చోడానికి కుర్చీ కూడా లేని పరిస్థితుల్లో కష్టబడ్డాం. 16 వేల కోట్ల ఆర్థిక లోటుతో ఆవిర్భవించిన రాష్ట్రాన్ని ఒక్కో ఇటుక పేర్చి నిర్మించుకున్నాం. సంక్షేమ పథకాలకు కూడా ప్రాధాన్యమిచ్చి రూ.200 ఉన్న పెన్షన్ రూ.2000 వరకు పెంచాం. పోలవరం అమరావతి నిర్మాణాలను ప్రారంభించాం. కానీ కులం మతం ప్రాంతం పేరుతో కుట్రలు చేసినా.. మనం ఏమరపాటుగా ఉండడంతో 2019లో అధికారం కోల్పోయాం. దుర్మార్గుడు అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని రకాలుగా నాశనం చేశాడు. పోలవరం నిలిపేశాడు. మూడు ముక్కల పేరుతో రాజధాని కుప్పకూల్చాడు. పరిశ్రమల్ని తరిమేశాడు. యువతకు ఉద్యోగాల్లేవు. గంజాయి, కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని దోచుకున్నాడు. గళం విప్పే కార్యకర్తల్ని వేధించారు.కక్ష సాధింపులకు పాల్పడ్డారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నాననే కక్షతో 54 రోజులు జైల్లో పెట్టారు. చంద్రబాబు నాయుడిని ఎలాంటి సంబంధం లేని కేసు పెట్టి ఏకంగా 53 రోజులు జైల్లో పెట్టాడు. కూటమి నాయకులంతా ఏకమై.. రాష్ట్రంలో మళ్లీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. 164 సీట్లు గెలుచుకోవడం కూటమి నాయకత్వానిదే. ప్రజల మద్దతుతో అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. గతంలో రూ.200 పెన్షన్ రూ.2000 చేశాం. రూ.3000 పెన్షన్ ఇస్తానన్న వ్యక్తి ఐదేళ్లు డ్రామాలాడితే.. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే రూ.4000 అందించారు. 64 లక్షల మందికి ఏటా రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి మహిళకు ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. తల్లికి వందనం పథకంతో ప్రతి పిల్లవాడికి రూ.15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో అందించాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేల చొప్పున లబ్ది చేకూరుస్తున్నాం. ప్రతి మహిళకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. ఆటో డ్రైవర్లు నష్టపోకుండా వారికి రూ.15 వేల చొప్పున అందిస్తున్నాం. ఈ పథకాలన్నింటినీ ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తా తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి రాష్ట్రం కోసం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ పడుతున్న శ్రమ ప్రజలంతా చూస్తున్నారు. 2014-19 మధ్య అనేక పెట్టుబడులు తీసుకొచ్చాం. జగన్ రెడ్డి వచ్చాక పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయి. మనం మళ్లీ రాగానే పెట్టుబడులతో రండి అని ఆహ్వానిస్తే భయంగా ఉందన్నారు. కానీ ముఖ్యమంత్రిగారు కల్పించిన భరోసాతో మళ్లీ ఈ రోజు 13 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విధానాలను పరిశీలించి, అధ్యయనం చేసి 25 పాలసీలు తీసుకొచ్చాం. పరిశ్రమలకు అందించే రాయితీలు, తోడ్పాటు గురించి ప్రకటించాం. చట్టంలో ఉన్న లోపాలను సవరించడంతో కనీ వినీ ఎరుగని రీతిలో పెట్టుబడులొచ్చాయి. దీనంతటికీ బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు గారు మాత్రమే. ఇది మా బ్రాండ్ అని కాలర్ ఎగరేసి చెప్పేలా చేశాం. గతంలో 2020 విజన్ ప్రకటించినపుడు అందరూ నవ్వారు. కంప్యూటర్లు కూడు పెడతాయా అని అసెంబ్లీ సాక్షిగా ఎద్దేవా చేశారు. కానీ నేడు హైదరాబాద్ చూస్తుంటే చంద్రబాబు విజన్ ఏంటో కనిపిస్తుంది. అలాంటి నాయకుడు మనకు ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర అదృష్టం. రాబోయే కాలంలో శాశ్వత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మాత్రమే అభివృద్ధి సంక్షేమం సక్రమంగా సాగుతుంది. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఏపీలో పాలన సాగుతోంది. ప్రపంచంలో తొలిసారిగా అమెరికా తర్వాత రెండో డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేశారు. గూగుల్ కోసం ఎన్నో రాష్ట్రాలు పోటీ పడినా చంద్రబాబుపై నమ్మకంతో ఏపీలో రూ.1.32 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టబోతోంది. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా మచిలీపట్నం పోర్టును గేట్ వే ఆఫ్ అమరావతిగా అభివృద్ధి చేయాలని చంద్రబాబు పని చేస్తున్నారు. మరో ఏడాది కాలంలో పోర్టును పూర్తి కాబోతోంది. పోర్టుకు అనుబంధంగా వచ్చే పరిశ్రమలకు మన సహకారం ఎంతో అవసరం. అదే సమయంలో స్థానిక సమస్యలను కూడా వీలైనంత వరకు పరిష్కరిస్తాను. ప్రతి పేద వాడికి పక్కా ఇల్లు కట్టించి ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం నడచుకుంటోంది. పెన్షన్ల మంజూరులో కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాం. భర్త చనిపోయిన వారికి, వృద్ధులకు వీలైనంత త్వరగా పెన్షన్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నాం.స్థానిక సంస్థల్లో కూటమి పార్టీ నాయకులతో కలిసి అడుగేద్దాం. గెలుపే లక్ష్యంగా ముందుకు నడుద్దాం. ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరిద్దాం. మన ప్రభుత్వం శాశ్వతంగా ఉండేలా ప్రజల్ని మెప్పించాలి. ఆ దిశగా పని చేయాలి. గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే. మన పార్టీ కార్యకర్తలే కాకుండా ప్రజలకు ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చినా క్షణాల్లో పరిష్కరించే స్థాయికి పార్టీ దూసుకు వెళ్లాలి. మనం అధికారంలోకి వస్తున్నాం. అభివృద్ధి చేస్తున్నాం. పరిశ్రమలు తీసుకొస్తున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నాం. కానీ ప్రభుత్వాలు మారడంతో పరిస్థితులు తలకిందులవుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా పార్టీ నాయకులంతా పని చేయాలి. కూటమి నాయకులతో కలిసి అడుగేయడం ద్వారా రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసుకునే వెసులుబాటు కలుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ , మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ , లంకె నారాయణప్రసాద్ , హసీం బేగ్ , పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు వేమూరి సాయి, ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు అంబల్ల గోవింద్ , మహమ్మద్ కరీముల్లా , జిజ్జువరపు రమేష్ , సెక్రటరీలు చలపతి రాజేశ్ , తిరుమాని నారాయణ , తాడపర్తి నిరంజన్ , ట్రెజరర్ ఐనాల లక్ష్మణరావు , మండల కమిటీ ఉపాధ్యక్షులు గంటా ముత్యాల రావు, ప్రధాన కార్యదర్శి కాటం మధుసూధన రావు , ఆర్గనైజింగ్ సెక్రటరీలు పంచకర్ల శివాజీ గణేష్ , దేవనబోయి వెంకటేశ్వరరావు, మణిపల్లి మునిధర్ రావు , సెక్రటరీలు పెరుబోయిన వెంకటయ్య , చిరివెళ్ల వెంకటేశ్వరరావు , దావు శ్రీనివాస రావు , ట్రెజరర్ కంచర కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈ మూడు పనులు చేస్తే ఏపీకి తిరుగుండదు..

## చంద్రబాబుకు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ సూచనలు



అమరావతి :సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మూడు కీలక సూచనలు చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు అమలు కావాలంటే సమర్థవంతమైన సింగిల్ విండో క్లియరెన్స్, భూ వివాదాల సత్వర పరిష్కారం, పర్యావరణ అనుమతులు త్వరగా రావాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.31 లక్షల ఉద్యోగాల అంచనాలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ మూడు కీలక సూచనలు చేశారు. విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో వచ్చిన పెట్టుబడులపై ట్వీట్ చేస్తూ.. ఆసక్తికర అంశాలను ప్రస్తావించారు. 'విశాఖపట్నంలో సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతంగా నిర్వహించి, పలు దేశ, విదేశీ సంస్థలతో కీలకమైన ఎంవోయూలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు. ఒప్పందాలు చేసుకోవడమే కాదు.. ఆ తర్వాత వాటిని అమలు చేసినప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుంది. సమర్థవంతమైన సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ ఉండాలి. భూ వివాదాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి. పర్యావరణానికి సంబంధించిన అనుమతులు సైతం త్వరగా రావాలి. అప్పుడే విశాఖపట్నం సీఐఐ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలు అమలవుతాయి. అలా జరిగితేనే రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది, ఉద్యోగాలు కూడా వస్తాయి' అన్నారు. విశాఖపట్నం సీఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఈ సదస్సులో పలు కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయి. విశాఖపట్నంలో జరిగిన ఈ సదస్సులో మూడు రోజుల్లో 613 ఒప్పందాలు జరిగాయని చెబుతున్నారు. 12 రంగాల్లో ఏకంగా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయంటున్నారు. అంతేకాదు 16.31 లక్షల మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. గూగుల్ తన డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయడంతో, ఇతర పెద్ద సంస్థలు కూడా ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ సంస్థలు ఒక్కొక్కటి 1,000 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లను నిర్మించడానికి ఒప్పందాలు చేసుకున్నాయి. ఇది విశాఖపట్నం యొక్క పారిశ్రామిక అభివృద్ధికి ఒక ముఖ్యమైన ముందడుగు.పారిశ్రామికవేత్తలలో మరింత విశ్వాసాన్ని నింపడానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొన్ని కీలక నిర్ణయాలు ప్రకటించారు. వచ్చే ఏడాది కూడా, నవంబర్ 14 మరియు 15 తేదీలలో, విశాఖపట్నంలోనే ఒక సదస్సును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు కోసం ప్రత్యేకంగా విశాఖ తీరంలో 'ఆంధ్ర మండపం' అనే పేరుతో ఒక వేదికను ఏర్పాటు చేస్తామని కూడా వెల్లడించారు. ఈ చర్యలు పెట్టుబడిదారులకు భరోసా కల్పించడమే కాకుండా, రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహిస్తాయి.

# పరకామణి కేసు, సీఐ సతీష్ డెత్ మిస్టరీ.. హత్యా? ఆత్మహత్యా?..




అమరావతి :తిరుమల పరకామణి చోరీ కేసు సాక్షి, టీటీడీ మాజీ అధికారి సీఐ సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీ సులు దర్యాప్తు ముమ్మ రం చేశారు. అందులో భాగంగా రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో ఆయన ప్రయాణి ంచిన బోగీలోని ప్రయాణికులను విచారించేందుకు సిద్ధమయ్యారు. ఇది ఆత్మహత్యా లేక హత్యా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఇక ఈ కేసులో మరింత స్పష్టత రావడానికి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. మూడు బొమ్మలను వివిధ స్థితుల్లో కింద పడేలా చేశారు.తిరుమల పరకామణి చోరీ కేసులో ప్రత్యక్ష సాక్షి, టీటీడీ మాజీ అధికారి సీఐ సతీష్ కుమార్ మృతి కేసు సంచలనం రేపిన సంగతి తెలిసిందే. సీతీష్ హత్యకు గురై ఉంటాడని భావిస్తున్న పోలీసులు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఇప్పటికే 10 ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా ఈ కేసును గుత్తి రైల్వే పోలీసుల నుంచి తాడిపత్రి పోలీసులకు బదిలీ చేయాలని అధికారులు నిర్ణయించారని సమాచారం. కాగా, సతీష్ ప్రయాణించిన రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని ప్రయాణికులను విచారించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. సతీష్ కుమార్ రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ఏసీ బోగీలో ప్రయాణించారు. అయితే, ఆ సమయంలో ఏసీ బోగీల్లో ఉన్న వారి వివరాలు సేకరించి పోలీసులు ఆరా తీస్తున్నారు. స్లీపర్, జనరల్ బోగీల్లోని వారిని కూడా విచారించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా %ూ%1 బోగీలో సతీష్ కుమార్ బ్యాగ్ ఉన్న.. 11వ సీటు పక్కన ప్రయాణికుల ద్వారా కూడా వివరాలు సేకరిస్తున్నారు పోలీసులు.సతీష్ కుమార్ మృతదేహం రైల్వే ట్రాక్ పక్కన దొరికింది. కాగా, సతీష్ ఆత్మహత్య చేసుకోవడానికి దూకాడా లేక ఎవరైనా తోసేసి ఉంటారా అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అందులో భాగంగా సతీష్ కుమార్ అసలు సీటు ఎందుకు మారారు? బెర్త్‌లో పడుకోకుండా.. బోగీ డోర్ దగ్గరకు ఎందుకెళ్లి ఉంటారు? సతీష్ అలా వెళ్లేటప్పుడు ఎవరైనా గమనించారా? అనే వివరాలు సేకరిస్తున్నారు. అంతేకాకుండా సతీష్ రైలు నుంచి కింద పడినప్పుడు.. బోగీ చివర్లో ఉండే అటెండెంట్ ఆ సమయంలో ఎక్కడున్నారు? తదితర కోణాల్లో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు, సతీష్‌కుమార్ శరీరంపై గాయాలకు సంబంధించి నమూనాలను.. ఫోరెన్సిక్ లేబొరేటరీకి పంపించారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత ఈ కేసులో మరింత స్పష్టత వస్తుందని దర్యాప్తు అధికారులు తెలిపారు.రాయలసీమ ఎక్స్‌ప్రెస్ నుంచి సతీష్ కుమార్ కింద పడిన ప్రదేశం నుంచి దాదాపు 30 మీటర్ల దూరంలో మృతదేహం దొరికింది. అయితే పోలీసులు ఆదివారం సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. సతీష్ శరీర బరువుతో సమానమైన రెండు బొమ్మల రైలు నుంచి కింద పడేశారు. సతీష్ కింద పడిన సమయంలో రాయలసీమ ఎక్స్‌ప్రెస్ గంటకు 110 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. కానీ సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసినప్పుడు రైలు వేగం తక్కువగా ఉంది.అందుకే ఆదివారం మరోసారి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. రైలు 120 కిలోమీటర్ల వేగంతో వస్తుండగా.. మూడు బొమ్మలను ఘటన స్థలంలో కిందకు తోసేశారు. నిల్చున్న స్థితిలో మొదటి బొమ్మను కిందికి తోశారు. అది 19 మీటర్ల దూరంలో పడిపోయింది. రెండో బొమ్మ జారిపడినట్లుగా చేయగా.. 27 మీటర్ల దూరంలో పడింది. మూడో బొమ్మ కూర్చొని ఉన్న స్థితిలో కింద పడేయగా.. 14 మీటర్ల దూరంలో పడింది. కాగా, సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసేటప్పుడు డ్రోన్లు కూడా ఉపయోగించారు పోలీసులు.

# 'సార్.. మీ డ్యాన్స్ అంటే నాకు చాలా ఇష్టం'..

## వైసీపీ మాజీ మంత్రి ట్వీట్‌కు నటుడు బ్రహ్మాజీ రిప్లై వైరల్



అమరావతి : మాజీ మంత్రి అంబటి రాంబాబు, విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సుకు పవన్ కళ్యాణ్ ఎందుకు హాజరుకాలేదని ట్వీట్ చేశారు. దీనికి టాలీవుడ్ నటుడు బ్రహ్మాజీ ఇచ్చిన రిప్లై వైరల్ అవుతోంది. 'మీ డ్యాన్సింగ్ స్టైల్ అంటే నాకు చాలా ఇష్టం సారు' అంటూ బ్రహ్మాజీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. గతంలోనూ నటుడు బ్రహ్మాజీ చేసిన కొన్ని ట్వీట్లు వైరల్ అయ్యాయి. మాజీ మంత్రి అంబటి రాంబాబు సోషల్ మీడియాలో బాగా యాక్టివ్‌గా ఉంటున్నారు. ఏపీలో రాజకీయ పరిణామాలతో పాటుగా పలు కీలక అంశాలపై స్పందిస్తుంటారు.. ట్వీట్‌లు చేస్తుంటారు. అంతేకాదు ఆయన ఓ యూట్యూబ్ ఛానల్ కూడా ఏర్పాటు చేశారు. పలు అంశాలపై ఆయన వీడియోలు రికార్డ్ చేసి ఆ యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి అంబటి రాంబాబు విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు గురించి ఘాటుగా ఓ ట్వీట్ చేశారు. అయితే ఆ ట్వీట్‌కు టాలీవుడ్ నటుడు బ్రహ్మాజీ ఇచ్చిన రిప్లై వైరల్ అవుతోంది.'విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన %జ××% సమ్మిట్ లో మన చిన్న కమ్మ. కళ్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా!' అంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు ట్వీట్ చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పవన్ కళ్యాణ్ ఎందుకు హాజరుకాలేదంటూ అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఈ ట్వీట్‌పై కూటమి పార్టీల కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐఐ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని.. అందుకే వైఎస్సార్‌సీపీ నేతలు ఇలా ట్వీట్‌లు చేస్తున్నారన్నారు. 'పవన్ కళ్యాణ్ సదస్సుకు ఎందుకు రాలేదని అడుగుతున్న మీరు.. వైఎస్ జగన్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో కూడా చెప్పాలి' అంటూ కొందరు ప్రశ్నించారు.అయితే మాజీ మంత్రి అంబటి రాంబాబు ట్వీట్‌కు నటుడు బ్రహ్మాజీ ఇచ్చిన రిప్లై వైరల్ అవుతోంది. మీ డ్యాన్సింగ్ స్టైల్ అంటే నాకు చాలా ఇష్టం సారు.. మరో సారి, రాబోయే రోజుల్లో మీ డ్యాన్స్ చూడాలనుకుంటున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. బ్రహ్మాజీ ఏ ఉద్దేశంతో ఈ రిప్లై ఇచ్చారో అంటూ చర్చ జరుగుతోంది. సెటైరికల్‌గా రిప్లై ఇచ్చారా అంటూ కొందరు ప్రస్తావించారు. అయితే బ్రహ్మాజీ ట్వీట్‌పై వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మండిపడ్డారు. గతేడాది బ్రహ్మాజి చేసిన ట్వీట్ వైరల్ అయ్యింది. ఏపీలో వరదలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. ప్రభుత్వం ప్రజల్ని పట్టించుకోవడం లేదన్నారు. ఈ ట్వీట్‌పై బ్రహ్మాజీ సెటైర్లు పేలుస్తూ ట్వీట్ చేశారు. 'జగనన్న మనం వెయ్యి కోట్లు రిలీజ్ చేద్దాం.. మన కార్యకర్తలను రంగంలోకి దించుదాం.. మనకు ప్రభుత్వం ఏం పని.. మనం కలిసి పోరాడుదాం మనం కలిసి పని చేద్దాం' అంటూ సెటైర్లు పేల్చారు. అయితే ఆ తర్వాత్ ట్వీట్‌ను డిలీట్ చేశారు. అంతేకాదు గతంలో హైదరాబాద్‌లో వర్షాలపై కూడా స్పందిస్తూ పడవలు కొనుక్కోవాలేమో అంటూ మరో ట్వీట్ చేశారు. తాజాగా మరోసారి అంబటి రాంబాబు ట్వీట్‌కు రిప్లై ఇచ్చారు.

# 'కిలిమంజారో' శిఖరాన్ని అధిరోహించిన యువతి.. కూటమి ప్రభుత్వంపై అభిమానంతో..




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కె కుసుమ టాంజానియాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించింది. డిగ్రీ చదువుతున్న ఈ యువతి.. భారత పతాకంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌ల ఫోటోలతో కూడిన బ్యానర్‌ను ప్రదర్శించి అభిమానం చాటుకుంది. కాగా, యూట్యూబ్‌లో చూసి కిలిమంజారో పర్వతం అధిరోహించాల నుకున్నట్లు కుసుమ తెలిపింది. పర్వతం ఎక్కేటప్పుడు ఇబ్బందులు ఎదురైనా.. వాటిని అధిగమించి కిలిమంజారో అధిరోహించినట్లు తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ యువతి పర్వతారోహణలో సత్తా చాటింది. డిగ్రీ చదువుతుండగానే.. టాంజానియాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించింది. 19ఏళ్ల వయసులోనే శిఖరాన్ని అధిరోహించి అందరినీ ఆశ్చర్యపరిచింది. పర్వతంపై భారత పతాకంతో పాటు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపై ఉన్న అభిమానాన్ని కూడా చాటుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఫొటోలు ఉన్న బ్యానర్ ప్రదర్శించింది.అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం దుగ్గుమర్రికి పెద్దన్న, నారాయణమ్మ దంపతుల కూమార్తె.. కె కుసుమ. ప్రస్తుతం డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈ 14న 5,895 మీటర్ల ఎత్తున్న కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి.. శనివారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకుంది. విమానాశ్రయంలో కుసుమకు.. కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన పర్యటన గురించి వివరాలు వెల్లడించింది కుసుమ.

### యూట్యూబ్‌లో చూసి..

యూట్యూబ్‌లో చాలా మంది పర్వతారోహకులు కిలిమంజారో పర్వతం ఎక్కడం చూశానని కుసుమ చెప్పింది. "యూట్యూబ్‌లో చూసి నేను కూడా అలా చేయాలని అనుకున్నాను. అయితే అది నా వల్ల అవుతుందో లేదో అన్న సందేహం కలిగింది. కానీ అనుకోకుండా కిలిమంజారో అధిరోహించే అవకాశం వచ్చింది. దీంతో నవంబరు 8న ఆఫ్రికాకు బయలుదేరాము. పర్వతం ఎక్కేటప్పుడు ఎన్నో ఇబ్బందులు తలెత్తాయి. వాతావరణం చాలా చల్లగా ఉంది. ఊపిరి తీసుకోవడం కష్టంగా అనిపించింది. వాటన్నింటినీ అధిగమించి.. కిలిమంజారో పర్వతం అధిరోహించడం ఎంతో అద్భుతంగా ఉంది. మా కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సహకారంతో పాటు వారు ఇచ్చిన ప్రోత్సాహం.. నేను ఈ ఘనత సాధించేలా చేశాయి" అని కె కుసుమ వెల్లడించింది.

### ఎమ్మెల్యే అభినందనలు..

పర్వతారోహణపై ఆసక్తితో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు కుసుమ తెలిపింది. తన సొంత ఖర్చులతోనే ఆఫ్రికాకు వెళ్లినట్లు కుసుమ వెల్లడించింది. ఈ ఘనత సాధించిన కుసుమను శింగనమల ఎమ్మెల్యే శ్రావణిశ్రీ అభినందించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఫ్రీ స్టాండింగ్ పర్వతం, ఆఫ్రికా ఖండంలోనే అత్యంత ఎత్తైన కిలిమంజారో శిఖరంపై కుసుమ (19) ఈ నెల 12న భారత జెండా ఆవిష్కరించడం గర్వకారణమన్నారు.

### 9 ఏళ్ల వయసులో..

గతంలో కూడా అనంతరపురం జిల్లాకు చెందిన ఓ బాలిక 9 ఏళ్ల వయసులో కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించింది. ఆసియా ఖండం నుంచి చిన్నవయసులో కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన మొదటి వ్యక్తిగా రిత్వికశ్రీ రికార్డులకెక్కడం గమనార్హం. కాగా ప్రపంచంలో రెండో స్థానంలో నిలిచింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికుల ఆందోళన.. చంద్రబాబు కామెంట్స్‌తో..!




విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల వేతనాల్లో కోత విధించిన సంగతి తెలిసిందే. ఉత్పత్తి ఆధారంగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని ఇటీవల స్టీల్ ప్లాంట్ యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి యాజమాన్యం కార్మికులపై నిందలు వేస్తోందని ఆరోపించారు. అంతేకాకుండా సీఎం చంద్రబాబు ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో కార్మికులు మరోసారి ఆందోళనకు దిగారు. అడ్మినిస్ట్రేషన్ భవనం ఎదురు గా.. భారీ స్థాయిలో కార్మికులు తరలివచ్చి ధర్నాకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల స్టీల్ ప్లాంట్ జారీ చేసిన.. కార్మికుల వేతనాలను ఉత్పత్తి ఆధారంగా చెల్లించాలన్న సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై కార్మికులు అసహనం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అంతేకాకుండా స్టీల్ ప్లాంట్ యాజమాన్యంపై కార్మికులు ఆరోపణలు చేశారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి.. కార్మికుల వైపు వేలు చూపిస్తోందని అన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం నాణ్యమైన రా మెటీరియల్స్ సరఫరా, యంత్రాల మరమ్మతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని కార్మికులు ఆరోపించారు. తమ వైఫల్యాలను కార్మికులపై మోపుతోంది న్నారు. అది అన్యాయం అని కార్మికులు మండిపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థపై కేంద్రం ఇచ్చిన హామీలను ఇచ్చింది.. మరి ఆ హామీలు నెరవేర్చకపోతే మంత్రులు, ఎంపీలు వారి జీతాలు తగ్గించుకున్నారా? అని కార్మికులు ప్రశ్నించారు. కార్మికులను రెచ్చగొట్టి ఉద్యమాన్ని అణగదొక్కడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. కాగా, కార్మికుల నిరసనలతో విశాఖ స్టీల్ ప్లాంట్ పరిసరాల్లో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.

### కార్మికుల జీతాల్లో కోత!

ఇటీవల స్టీల్ ప్లాంట్ ఉత్పత్తికి.. కార్మికుల వేతనాలకు మెలిక పెడుతూ సర్క్యులర్ జారీ చేసింది యాజమాన్యం. నవంబర్ నుంచి ప్లాంట్ ఉత్పత్తి లక్ష్యాల ఆధారంగా.. కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని సర్క్యులర్‌లో పేర్కొంది. సెప్టెంబర్ 2025 వరకు పూర్తి వేతనం ఇచ్చినా.. ఉత్పత్తి లక్ష్యాలు నెరవేరలేదని.. దీంతో ప్లాంట్‌పై ఆర్థిక ప్రభావం పడిందని యాజమాన్యం పేర్కొంది. అందుకే ఇకపై లక్ష్యాలను చేరుకుంటేనే పూర్తి వేతనాలు చెల్లిస్తామని.. లేకపోతే కోత విధిస్తామని ప్లాంట్ యాజమాన్యం చెప్పింది. అందులో భాగంగా వివిధ విభాగాలకు రోజువారీ లక్ష్యాలను విధిస్తామని తెలిపింది. అంతేకాకుండా మెటీరియల్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ కోసం ప్రత్యేక నిబం ధనలు పొందుపరిచింది. ఎంఎం విభాగం ఉద్యోగుల జీతం కూడా.. ప్లాంట్ ఉత్పత్తి సగటు ఆధారంగానే ఉంటుందని చెప్పడం గమనార్హం. యాజమాన్య నిర్ణయంపై కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు కార్మికులను.. అగ్గిమీద గిగ్గులం అయ్యేలా చేశాయి.

### తిని పడుకుంటే జీతాలిస్తారా..?

విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి శనివారం చంద్రబాబు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వైసీపీ విమర్శలకు కౌంటర్ ఇచ్చే క్రమంలో.. ఇంట్లో పడుకుని పనిచేయకపోతే.. ఊరికే జీతాలు ఇస్తారా అని చంద్రబాబు ప్రశ్నించారు. పని చేయకుండా ఉంటే.. ప్రతిసారీ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం డబ్బులిస్తాయా అని చెప్పారు. ప్రభుత్వం రంగంలోని మిగతా సంస్థలు లాభాల్లో ఉంటే.. విశాఖ స్టీల్ ప్లాంట్ ఎందుకు నష్టాల్లో ఉందని చంద్రబాబు ప్రశ్నించారు. అయితే ఈ వ్యాఖ్యలపై వైసీపీ, వామపక్షాలతో పాటు కార్మికుల నుంచి వ్యతిరేకత వస్తోంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఏపీలో కొత్తగా ఎన్‌టీపీసీ అణువిద్యుత్ ప్రాజెక్ట్?.. దేశంలోని ఈ నాలుగు రాష్ట్రాల్లో మాత్రమే!

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌కు అణు విద్యుత్ ప్రాజెక్ట్ వచ్చే సూచనలున్నాయి! దేశీయంగా విద్యుత్ ఉత్పత్తిలో దూసుకుపోతున్న ఎన్‌టీపీసీ, రాష్ట్రంలో ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తోంది. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ లక్ష్యంతో, ఎన్‌టీపీసీ 30% వాటాను సాధించాలని చూస్తోంది. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడమే కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుస్తుంది అని అధికారులు భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు అణు విద్యుత్ ప్రాజెక్ట్ వచ్చే అవకాశం ఉంది. దేశంలోని అగ్రగామి విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్‌టీపీసీ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 700 మెగావాట్లు, 1000 మెగావాట్లు, 1600 మెగావాట్ల సామర్థ్యంతో అణు విద్యుత్ ప్రాజెక్టులకు ప్లాన్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల్లో అవసరమైన ప్రాంతాలను వెతికే పనిలో ఉన్నారట. 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తిని 2047 నాటికి సాధించాలనే టార్గెట్ పెట్టున్నారట. ఎన్‌టీపీసీ 30 గిగావాట్ల ఉత్పత్తితో 30% వాటాను సాధించాలని భావిస్తున్నారట.అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (ఏఈఆర్‌బీ) గుర్తించి, అనుమతి ఇచ్చిన ప్రాంతాల్లోనే ఈ ప్లాంట్లను నిర్మించనున్నారట. ఒక గిగావాట్ అణు విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సుమారు రూ.15,000 నుండి రూ.20,000 కోట్ల వరకు పెట్టుబడి అవసరమవుతుందని అంచనా. ప్లాంట్ నిర్మాణం ప్రారంభం నుంచి విద్యుత్ ఉత్పత్తి మొదలయ్యే వరకు కనీసం మూడేళ్లు పడుతుందని సంస్థ భావిస్తోందట. ఈ అణు విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా దేశ ఇంధన భద్రతను పెంపొందించడంతో పాటు, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించాలనేది ప్రభుత్వ యోచన. ఎన్‌టీపీసీ ఈ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించనుంది. ఈ ప్రాజెక్టుల వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని భావిస్తున్నారు.ఎన్‌టీపీసీ తన విద్యుత్ ఉత్పత్తిని విస్తరించడానికి అణు విద్యుత్ ప్లాంట్లపై ఫోకస్ పెట్టింది. ఈ కొత్త ప్లాంట్లకు అవసరమైన యురేనియం వంటి ముడి పదార్థాలను సేకరించడంపై సంస్థ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. యురేనియం సేకరణ కోసం విదేశీ మార్కెట్లను కూడా అన్వేషిస్తోంది. ఈ దిశగా, యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో ఒక ముఖ్యమైన వాణిజ్య-సాంకేతిక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం అణు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి, నిర్వహణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ముడి పదార్థాల సరఫరాలో సహాయపడుతుంది.ఎన్‌టీపీసీ, దేశ విద్యుత్ అవసరాలను తీర్చడానికి, పునరుత్పాదక ఇంధన వనరులతో పాటు అణు విద్యుత్‌ను కూడా ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళికలో భాగంగా, రాజస్థాన్‌లో న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్‌తో కలిసి



సుమారు రూ.42,000 కోట్ల విలువైన ఒక పెద్ద అణు విద్యుత్ ప్లాంట్‌ను నిర్మిస్తోంది. ఈ ప్లాంట్ పూర్తయితే, దేశ విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఎన్‌టీపీసీ దేశవ్యాప్తంగా 84,848 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ సామర్థ్యంలో బొగ్గు, గ్యాస్, జల విద్యుత్, సౌర విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఎన్‌టీపీసీ తన విద్యుత్ ఉత్పత్తిలో అణు విద్యుత్‌కు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ అణు విద్యుత్ ప్లాంట్ పూర్తయితే, దేశ విద్యుత్ సరఫరాలో ఇది ఒక ముఖ్యమైన భాగంగా మారుతుంది.

## ఏపీలో వీధి కుక్కలపై కీలక ఆదేశాలు.. ఇకపై అలా చేయొద్దు, మార్గదర్శకాలు జారీ!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీధి కుక్కల కోసం ప్రత్యేక ఆహార జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రోడ్లపై ఆహారం పెట్టడాన్ని నిషేధిస్తూ, సంతాన నియంత్రణ సర్జరీలు, రేబిస్ వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నారు. ప్రమాదకరంగా ప్రవర్తించే కుక్కలకు ప్రత్యేక షెల్టర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీధి కుక్కల కోసం ప్రత్యేతక ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ వీధుల్లో తిరిగే కుక్కల కోసం ప్రత్యేక ఆహార జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రోడ్లపై ఆహారం పెట్టడాన్ని నిషేధించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వీధుల్లో కుక్కలకు సంతాన నియంత్రణ సర్జరీలు, రేబిస్ వ్యాక్సిన్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్రంగా పరిగణిస్తామన్నారు అధికారులు. అందుకే ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాలు జారీ చేశారు. మున్సిపల్, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల కమిషనర్లకు సూచనలు చేశారు. వీధుల్లో కుక్కలకు ఆహారం పెట్టడం వల్ల అవి ఒకే చోట గుమిగూడి సమస్యలు సృష్టిస్తున్నాయి. అందుకే ప్రత్యేక ఆహార జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే 2024 జూన్ 1 నాటికి పట్టణ స్థానిక సంస్థల్లో 2,24,732 కుక్కలకు సంతాన నిరోధక సర్జరీలు చేయించామని అధికారులు తెలిపారు. మరో 1.36 లక్షల కుక్కలకు ఈ సర్జరీలు చేయించాల్సి ఉంది అన్నారు.ఈ ఆపరేషన్ల కోసం 45 చోట్ల ఆపరేషన్ థియేటర్లు, అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయి. 197 మంది శిక్షణ పొందిన సిబ్బందితో కుక్కలను పట్టుకుని సంరక్షించేందుకు అందుబాటులో ఉన్నారు. రేబిస్ వ్యాధి ప్రబలకుండా, కుక్కల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈ చర్యలు తీసుకుంటున్నారు. సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు, రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని సురేష్‌కుమార్ హెచ్చరించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నారు.ప్రత్యేక షెల్టర్లను ఏర్పాటు చేసి రేబిస్ సోకిన శు నకాలను గుర్తించి అవసరమైతే వాటిని ఉంచాలని నిర్ణయం తీసుకున్నారు రాష్ట్ర పురపా లక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్. అంతేకాదు ప్రమాదకరంగా ప్రవర్తించే కుక్కల్ని సంరక్షణ కేంద్రాల్లో పెట్టాలని నిర్ణయించారు. ఈ షెల్టర్లు అన్ని నగరపాలక సంస్థల్లో విధిగా ఏర్పాట్లు చేయాలి అన్నారు. దశల వారీగా మిగిలినచోట్లా కూడా వీటిని అమలు చేయాలన్నారు. శునకాల నియంత్రణ కార్యక్రమాలపై పర్యవేక్షణ కోసం రాష్ట్ర, నగర, పట్టణ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలి అన్నారు. సుప్రీం కోర్టు ఇటీవల వీధి కుక్కల విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వాలు అవసరమైన చర్యలు చేపట్టారు.. ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## సౌదీ బస్సు ప్రమాదం మృతుల్లో హైదరాబాద్ వాసులు.. సీఎం రేవంత్ దిగ్భ్రాంతి, కంట్రోల్ రూం ఏర్పాటు

సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మక్కా నుంచి మదీనాకు వెళ్తున్న యాత్రికుల బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో భారీ అగ్నిప్రమాదం జరిగి, 42 మంది యాత్రికులు సజీవదహనమయ్యారు. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్‌కు చెందినవారేనని ప్రాథమిక సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సహాయక చర్యలకు ఆదేశించారు.సౌదీ అరేబియాలో అత్యంత ఘోరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మక్కా నుంచి మదీనాకు వెళ్తున్న యాత్రికుల బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో భారీ అగ్నిప్రమాదం జరిగి.. ఏకంగా 42 మంది యాత్రికులు సజీవదహనమయ్యారు. మృతుల్లో ఎక్కువ మంది భారతీయ యాత్రికులేనని.. ఇందులోనూ హైదరాబాద్‌కు చెందినవారు అధికంగా ఉన్నారని ప్రాథమిక సమాచారం అందుతోంది. సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల ప్రాంతంలో (సౌదీ కాలమానం ప్రకారం) మక్కా యాత్ర ముగించుకుని మదీనాకు బయలుదేరిన యాత్రికుల బస్సును డీజిల్ ట్యాంకర్ బలంగా ఢీకొట్టింది. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి క్షణాల్లోనే బస్సు మొత్తం వ్యాపించాయి.ప్రమాదం జరిగిన సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటం వల్ల వారికి తప్పించుకునే అవకాశం దక్కలేదు. దీంతో 42 మంది దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్‌వాసులేనని తెలియడంతో నగరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మల్లేపల్లి, బజార్‌ఘాట్ ప్రాంతాలకు చెందిన సుమారు 16 మంది యాత్రికులు ఉన్నట్లు తెలిసింది. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన ఈ యాత్రికులు మెహదీపట్నంలోని రెండు ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెన్సీల ద్వారా ఉమ్రా యాత్రకు వెళ్లారు. మృతి చెందిన వారిలోనూ ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఉన్నట్లు తెలిసింది.ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు వెంటనే విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులతో చర్చించారు. ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్‌తో సమన్వయం చేసుకుని సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.బాధితుల కుటుంబాలకు సకాలంలో సమాచారం, సహాయం అందించేందుకు రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. బాధితుల కుటుంబ సభ్యులు లేదా సమాచారం కావాల్సిన వారు సంప్రదించడానికి అధికారులు హెల్ప్‌లైన్ నంబర్లను విడుదల చేశారు o91 79979 59754, o91 99129 19545 ద్వారా సంప్రదించాలని కోరారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా.. మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుల్లో తెలంగాణ వాసులు ఉంటే వారు ఏ ఏజెన్సీ ద్వారా ప్రయాణించారో తెలుసుకునేందుకు హజ్ కమిటీ ప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి స్పష్టత ఈరోజు మధ్యాహ్నం వరకు వచ్చే అవకాశం ఉంది.

## విశాఖ ఆంధ్ర యూనివర్శిటీ పూర్వ విద్యార్థి పెద్ద మనసు.. ఏకంగా రూ.70 లక్షల విరాళం

అమరావతి :ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థులు భారీ విరాళాలు ప్రకటించి అందరినీ ఆకట్టుకున్నారు. అమెరికాలో స్థిరపడిన దేవ పురాణం రూ.70 లక్షలు ఇవ్వగా, క్యాంపస్ సుందరీకరణకు, పరిశోధనలకు ఈ నిధులు ఉపయోగపడనున్నాయి. మరికొందరు కూడా సాయం చేస్తామని చెప్పారు. పలువురు ప్రముఖులు కూడా తమ వంతు సహకారం అందించడంతో ఏయూ అభివృద్ధికి కొత్త ఊపు రానుంది.విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) కు పూర్వ విద్యార్థి భారీ విరాళం అందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిధుల సేకరణ, కార్యక్రమాల నిర్వహణపై ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో ఏయూ పూర్వ విద్యార్థులతో డా.వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ శతాబ్ది వేడుకల సందర్భంగా విశ్వవిద్యాలయంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. అయితే అమెరికాలో స్థిరపడిన ఏయూ పూర్వ విద్యార్థి దేవ పురాణం ఈ కార్యక్రమంలో భారీ విరాళాన్ని ప్రకటించారు.




దేవ పురాణం రూ.70 లక్షల విరాళం ఇస్తానని.. ఈ నిధుల్లో రూ.50 లక్షలు ఏయూ క్యాంపస్ సుందరీకరించడానికి,.. మిగిలిన రూ.20 లక్షలు లేటెస్ట్ రీసెర్చ్ దిశగా ప్రోత్సహించడానికి పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ స్థాపనకు ఉపయోగించాలని చెప్పారు. ఏయూలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఏర్పాటుకు ఢిల్లీ ఐఐటీ మాజీ సంచాలకులు, ఏయూ సివిల్ ఇంజినీరింగ్ పూర్వ విద్యార్థి ఆచార్య వి.ఎస్.రాజు ముందుకు వచ్చారు. ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘానికి ఐఐటీ భువనేశ్వర్ పూర్వ సంచాలకులు రూ.7.5 లక్షల విరాళం ప్రకటించారు.ఏయూలో చదివినప్పటి జ్ఞాపకాలను దేవ పురాణం తన చదువుకున్న గుర్తు చేసుకుని అందరితో పంచుకున్నారు. ఆయన ప్రకటించిన రూ.70 లక్షల విరాళం ఏయూ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని భావిస్తున్నానన్నారు. రూ.50 లక్షలతో క్యాంపస్‌ను అందంగా తీర్చిదిద్దడం, మిగిలిన నిధులతో పరిశోధనలకు ఊతం ఇవ్వడం వంటివి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఆచార్య వి.ఎస్.రాజు, ఐఐటీ భువనేశ్వర్ పూర్వ సంచాలకులు వంటి ప్రముఖులు ముందుకు రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. వారి విరాళాలు, సహకారం ఏయూ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక అంటున్నారు. ఇటు ఏయూలోని గ్రౌండ్‌లో రెండు రోజుల పాటూ సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నెల 14, 15 తేదీల్లో ఈ సదస్సును నిర్వహించగా భారీగా పెట్టుబడులు, కంపెనీలు, పరిశ్రమలు వచ్చాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది.

## నెలకు రూ.లక్షా 20వేలు సంపాదిస్తున్న జైల్లో ఖైదీలు.. ఎలాగో తెలుసా!

రాజమహేంద్రవరం: జైల్లో ఖైదీలు కూడా లక్షల్లో సంపాదిస్తున్నారని తెలుసా? రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఖైదీలు సేంద్రియ వ్యవసాయం, డెయిరీ వ్యాపారాలు చేస్తూ నెలకు రూ.1.20 లక్షల ఆదాయం ఆర్జిస్తున్నారు. తమకు నచ్చిన పనులు చేస్తూ, నైపుణ్యాలు నేర్చుకుంటూ, ఆత్మవిశ్వాసంతో బతుకుతున్నారు. ఈ ఆదాయంతో జైలు నిర్వహణతో పాటు, ఖైదీల పునరావాసానికి కూడా తోడ్పడుతోంది. ఖైదీల సంపాదనకు సంబధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సాధారణంగా జైల్లో ఖైదీలు ఏం చేస్తుంటారనే అనుమానం రావొచ్చు. జైల్లో కూడా ఖైదీలకు కూడా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ఉపాధి ఉంటుందని తెలుసా. అవును మీరు వింటున్నది నిజమే.. జైల్లో ఖైదీలు కూడా డబ్బులు సంపాదిస్తున్నారు.. అది కూడా నెలకు ఏకంగా రూ.లక్షల్లో. ఓవైపు ఉపాధి, మరోవైపు ఆదాయం కూడా వస్తోంది. రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో కూడా ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్నారు. వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో పనులకు అవకాశం ఉంటుంది. అక్కడ ముఖ్యంగా వ్యవసాయం చేస్తున్నారు.. పంటల్నిసాగు చేయడంతో పాటుగా డెయిరీ కూడా నిర్వహిస్తున్నారు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ఈ సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. ఖైదీలు ఎటువంటి రసాయనాలు వాడకుండా, సహజ పద్ధతుల్లోనే పంటలు పండిస్తున్నారు. దీనివల్ల వచ్చే ఆదాయంతో కారాగార నిర్వహణకు కొంత చేయూత లభిస్తోంది. అలాగే ఖైదీలకు ఆరోగ్యకరమైన ఆహారం కూడా అందుతోంది. ఈ వ్యవసాయ కార్యకలాపాల్లో పాల్గొనే ఖైదీలకు పని దొరకడమే కాకుండా, వారికి ఒక నైపుణ్యం కూడా అలవడుతుంది. పంటల సాగు, వాటిని మార్కెట్లో అమ్మడం వంటి పనులను వారు నేర్చుకుంటున్నారు. ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.ఈ ప్రాజెక్ట్ ద్వారా కారాగారం ఆదాయాన్ని పెంచుకోవడమే కాకుండా, ఖైదీల పునరావాసానికి కూడా తోడ్పడుతోంది. ఇలా రాజమహే ంద్రవరం జైల్లో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు, ఆకుకూ రలు పండిస్తూ నెలకు ఏకంగా రూ.1.20 లక్షల ఆదాయం సంపాదిస్తున్నారు. ఈ ఆదాయంలో రూ.లక్ష విలువైన ఉత్పత్తులను ఖైదీలు బయట ప్రజలకు అమ్ముతున్నారు.. మిగిలిన రూ.20 వేల విలువైన కూరగాయలను మాత్రం జైల్లోనే ఖైదీల ఆహారానికే ఉపయోగిస్తున్నారు. 20 మంది ఖైదీలకు ఈ సాగు, అమ్మకాల బాధ్యతలను అప్పగించారు.జైల్లో కూరగాయల సాగు మాత్రమే కాదు.. ఓ డెయిరీ కూడా నిర్వహిస్తున్నారు. 80 పశు వులతోరోజుకు దాదాపుగా 200 లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ పాలను ఖైదీల కోసం ఉపయోగిస్తున్నారు.. ఒకవేళ అదనంగా పాలు అవసరమైతే వాటిని బయట నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఈ డెయిరీలో పశువుల కోసం గడ్డిని




కూడా దాదాపు ఆరెకరాల్లో సాగు చేస్తున్నారు. అలాగే పశు వులకు అవసరమైన దాణా కూడా బయట కొనుగోలు చేస్తున్నామని జైలు అధికారులు చెబుతున్నారు. వ్యవసాయం, డెయిరీ మాత్రమే కాదు మరికొన్ని ఉపాధి పనుల్ని కూడా కల్పిస్తున్నారు.. ఆ ఉత్పత్తుల్ని కూడా బయట విక్రయిస్తున్నారు. రాజమహేంద్రవరం జైలు మాత్రమే కాదు.. మరికొన్ని జైళ్లలో కూడా ఖైదీలకు ఉఫాధి కల్పిస్తున్నారు.. కొన్ని చోట్ల ఖైదీలే పెట్రోల్ బంకులు సైతం నడుపుతున్నారు. మొత్తం మీద జైళ్లశాఖ అమలు చేస్తున్న కార్యక్రమంపై ప్రశంసలు వస్తున్నాయి.

## ఏపీలో డ్వాక్రా మహిళలకు బంపరాఫర్.. ఒక్కొక్కరు రూ.4లక్షలు సంపాదించొచ్చు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు అద్భుతమైన ఉపాధి అవకాశాన్ని కల్పిస్తోంది. కొర్రమీను చేపల పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితోనే ఏడాదికి లక్షల్లో ఆదాయం సంపాదించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బ్యాంకుల సహకారంతో రుణాలు, శిక్షణ అందించి, స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ పథకం దోహదపడు తుంది. డ్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తోంది.. వారు ఆర్థికంగా స్థిరపడేలా పథకాలను అమలు చేస్తోంది. తాజాగా డ్వాక్రా మహిళలకు కొర్రమీను చేపల పెంపకం ద్వారా ఆదాయం పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



తక్కువ ఖర్చుతో ఏడాదికి రూ.3 నుంచి 4 లక్షల వరకు నికర ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బ్యాంకులు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కొత్త ఆదాయ మార్గం ద్వారా స్వయం సహాయక సంఘాలలోని డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలని అధికారులు ఆశిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా ఈ కొర్రమీను చేపల పెంపకం ప్రాజెక్టును రూపొందించారు. బ్యాంకుల సహకారంతో రుణాలు అందించి, మహిళలకు శిక్షణ కూడా ఇవ్వనున్నారు. ఈ పెంపకం కోసం సర్కిలేటరీ విధానంలో మంచినీటిలో చేపలను పెంచుతారు. ఈ పద్ధతిలో చేపలను పెంచడం వల్ల నీటి వృధా తగ్గుతుంది. ఒక పెద్ద చెరువుతో పాటు, సింథటిక్ లేదా ఫైబర్ వంటి తేలికపాటి సామాగ్రితో చిన్న చెరువును నిర్మించుకోవచ్చు. దీనికి కేవలం పది సెంట్ల స్థలం సరిపోతుంది. ఈ విధంగా, తక్కువ స్థలంలోనే ఎక్కువ చేపలను పెంచి, మంచి ఆదాయం పొందవచ్చు.నాలుగు నెలలు పాటూ చిన్నపాటి చెరువులో 10 నుంచి 20 గ్రాముల పిల్లలను ముందుగా పెంచుతారు. ఆ తర్వాత మరో నాలుగు నెలలు పెద్దచెరువులో వేసి పెంచుతారు. అప్పుడు ఒక్కో చేప కిలో వరకు బరువు పెరుగుతుంది. ముందుగా చెరువులో పిల్లలకు రూ.15వేలు ఖర్చవుతుంది. చేపల మేతకు రూ.1,12,000 ఉంటుంది.. ఇది మొత్తం కలిపి రూ.1,27,000 పెట్టుబడి అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఇలా మొత్తం దాదాపు 935 కిలోల చేపలు ఉత్పత్తి అవుతాయని అంచనా. మార్కెట్‌లో కొరమీను చేపలు కిలో రూ.280 చొప్పున విక్రయిస్తే రూ.2,49,536 వరకు ఆదాయం వస్తుంది. అయితే చేపల పెంపకానికి పెట్టుబడి పోగా రూ.1,22,536 వరకు నికర ఆదాయం వస్తుందని చెబుతున్నారు. ఏడాదిలో మూడుసార్లు చేపల్ని విక్రయిం చొచ్చు.. అంటే ఏడాదికి దాదాపు రూ.4లక్షల వరకు ఆదాయం వస్తుందంటున్నారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు కొర్రమీను చేపల పెంపకం ద్వారా ఆదాయం సంపాదించే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు. మార్చి నెలాఖరు నాటికి యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉదయ్ ఆక్వా సంస్థ ఈ మహిళలకు సలహాలు, సూచనలు అందిస్తూ, తయారైన చేపలను కొనుగోలు చేస్తుంది. మహిళలు తమ ఉత్పత్తులను స్వయంగా కూడా అమ్ముకోవచ్చు. కొర్రమీను చేపల పెంపకం తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అందిస్తుంది. ఈ చేపలు త్వరగా పెరుగుతాయి. వీటిని పెంచడానికి పెద్దగా స్థలం కూడా అవసరం లేదు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

# "Insult to My Sister Is Unbearable": Tej Pratap Yadav Defends Rohini Acharya Amid Family Feud




Tej Pratap Yadav has come out strongly in support of his sister Rohini Acharya after she levelled serious allegations against members of their own family.Her decision to cut ties, leave the country and publicly narrate her experience has triggered a fresh wave of turmoil within the RJD circle. She had also claimed that a slipper was raised at her, a moment that reportedly left her shaken and deeply hurt.Sharing his emotional reaction online, Tej Pratap said he could no longer remain silent after what his sister allegedly faced. "I tolerated what happened to me. But the insult inflicted on my sister is unbearable under any circumstance," he wrote, recalling how he was removed from the family and the party by their father, Lalu Prasad Yadav. According to him, the situation has deeply affected him and disturbed his emotional state.Rohini left for Singapore soon after her accusations surfaced, claiming harassment from within the home circle. Tej Pratap said the incident had turned his pain into rage and cautioned that Bihar's people would never forgive those responsible. "Ever since I heard the news of slippers being raised at my sister Rohini, the pain in my heart has turned into fire. When the sentiments of the public are hurt, the dust on the intellect is blown away. These few faces have clouded Tejaswi's intellect as well," he said while criticising unnamed individuals for influencing the family environment. Tej Pratap went on to indicate that he is prepared for a confrontation if required, seeking approval from his father to protect family honor. "The consequences of this injustice will be extremely dire. The reckoning of time is very harsh. I request the honorable RJD National President and my father, my political guru, Shri Lalu Prasad Ji. Father, give me a signal... just one nod, and the people of Bihar will bury these Jaichands themselves. This fight is not about any party, it is about the honor of a family, the dignity of a daughter, and the self-respect of Bihar," he warned.Tej Pratap had earlier been disowned and expelled from RJD after what the party labelled as irresponsible behaviour, shortly after he wrote online about being in a relationship. He later insisted that his account had been hacked. Meanwhile, Rohini has named Sanjay Yadav along with Rameez Khan, a close associate of Tejashwi Yadav, as the alleged catalysts behind the family split. According to her, she was pressured to withdraw from public life and move away from her family home.In an emotional follow up message, she spoke of humiliation and allegations placed upon her following a disagreement over election matters. Rohini, who donated a kidney to her father in 2022, claimed she was accused of procuring a political ticket in exchange for a "dirty kidney," a charge that has now added to the ongoing controversy.

# Campus Unrest Pushes Punjab University To Postpone Exams




Panjab University has found itself at the centre of a growing storm, forced to postpone all examinations slated for November 18 to 20 as student protests intensify on campus. What began as a call for the long-delayed Senate election schedule has transformed into a full-fledged movement, drawing in political parties, farmer groups, and city police forces. Controller of Examinations Jagat Bhushan announced the deferment on Friday, assuring students that fresh dates will be issued soon. For now, the university has urged candidates to stay glued to official updates-a sign of uncertainty gripping the institution.The spark behind the agitation is simple: students want the university to announce the Senate poll schedule. The election, pending for months, has become a rallying point for student groups who accuse the administration of unnecessary delays. Many had already declared they would boycott exams beginning November 18 unless their demand was addressed.On November 12, representatives met the Vice Chancellor, who assured them that the election schedule is awaiting final approval. But assurance wasn't enough. The protests only gathered momentum.The past few days have seen the tension shift from simmering discontent to open confrontation. As students tried to enter the campus, police intervened, resulting in mild lathi-charge and brief clashes. The air rang with slogans like "Go back, Chandigarh Police," as protesters pushed forward under the banner of the "Panjab University Bachao Morcha."Farmer leaders also joined the march, adding weight-and emotion-to the agitation. Barricades at the Chandigarh-Mohali border reportedly fell as groups surged forward.The agitation gained further momentum when multiple political outfits stepped in. Leaders from AAP, the Congress, Shiromani Akali Dal (SAD), and even Samyukta Kisan Morcha (SKM Non-Political) voiced support for the students. SAD chief Sukhbir Singh Badal visited the protest site, calling for unity to "protect the university." He promised that an SAD-led delegation would approach the Vice President of India to seek intervention in the matter.Student leaders insist the movement will not lose steam until the Senate poll schedule is officially released. PUCSC Vice President Ashmeet Singh alleged that students were being denied campus entry, while fellow leader Abhishek Dagar reaffirmed that the protest would continue unabated.The current turmoil has roots in the Centre's October notification to restructure PU's Senate and Syndicate-an order later withdrawn on November 7. But the unease it created still lingers.The postponement of exams, clashes on campus, and rising political involvement underscore a larger crisis in university governance-a crisis that students say they will not let slip into silence

# Bhagwat Reasserts: 'RSS Runs on Guru Dakshina and Dedication'



RSS chief Mohan Bhagwat on Saturday once again addressed a question that has long followed the organisation - how is the Sangh funded? Speaking in Jaipur, Bhagwat reiterated that the Rashtriya Swayams evak Sangh is sustained chiefly through Guru Dakshina, the voluntary contributions of its own members.He said the explanation had been given countless times, yet "some people still find it difficult to believe that the Sangh runs purely on the dedication and contributions of swayamsevaks."Bhagwat was delivering the Deendayal Memorial Lecture, hosted by the Ekatma Manavdarshan Resea rch and Development Foundation, when he noted that all major questions about the RSS had been answered repeatedly - except the one about finances.He insisted that the organisation operates through the "spirit of dedication" of volunteers. "People find it hard to accept that members run the Sangh at their own expense," he said, emphasising that Guru Dakshina is offered out of commitment, not obligation.Turning to India's global standing, Bhagwat said the world increasingly looks towards India for answers to pressing international challenges. The country, he said, is no longer progressing "inch by inch" but "mile by mile."He added that India possesses both the intellectual resources and the respect needed to play a vital role in global problem-solving.Reflecting on the history of global conflicts, Bhagwat said wars often arise from nationalism taken to extremes. Although world leaders have discussed internationalism as a corrective, many nations still prioritise national interest above everything else, he observed.On Sunday, Bhagwat attended another event in Jaipur to release a book titled "...Aur Yeh Jeevan Samarpit" - a tribute to 24 late RSS pracharaks from Rajasthan.Here too, he returned to the theme of selfless service. For an RSS volunteer or pracharak, he said, "the Sangh's work is always supreme." Recalling his own appointment, he said the Sangh had asked him to become Sarsanghchalak, and he had agreed without hesitation. "If tomorrow the Sangh asks me to step down and sweep the floors, I will do that too," he said.A true pracharak, Bhagwat insisted, does not aspire to recognition. "A pracharak gives everything-time, energy, life-without expecting even a mention of his name," he said.He added that previous generations of pracharaks faced far more hardship and that many remained unsung despite their contributions. "We did not join the Sangh to show our faces to the world," he said.Those who do not understand this spirit, he added, may continue to question or criticise the RSS - but volunteers remain steadfast.Bhagwat noted that despite recurring doubts, criticisms and questions from outside, the RSS has grown steadily over the last hundred years. "If circumstances and fate allowed, every RSS volunteer would become a pracharak," he said, returning once again to the ideal of lifelong dedication.The Jaipur events underscored Bhagwat's renewed effort to counter persistent speculation about the RSS's financial model while highlighting the ethos of selfless service that he said continues to shape the organisation's expansion.

# Trump Says Republicans Drafting Bill To Sanction All Countries Trading With Russia





President Donald Trump on Sunday said that Republican lawmakers are preparing legislation that would impose strict sanctions on any country engaged in business or trade with Russia. He also indicated that Iran may be added to the list of nations that could face penalties under the proposed law.Speaking to reporters, Trump said, "As you know, I suggested it, so any country that does business with Russia will be very severely sanctioned." He added that lawmakers "may add Iran to that."The move comes shortly after the United States announced what Trump described as "tremendous" sanctions targeting Russian oil giants Lukoil and Rosneft. These measures are aimed at weakening Russia's energy sector and limiting its ability to finance the war in Ukraine.According to Trump, the new bill being drafted by Republican members of Congress is intended to strengthen U.S. efforts to economically isolate Russia by penalizing foreign governments that continue trade or energy cooperation with Moscow. The legislation seeks to expand pressure on countries that provide Russia with economic support or help offset the impact of existing sanctions.The proposed law, which is still under development, has Trump's full backing. He said it forms part of a broader strategy to curb Russian aggression by cutting off avenues of financial resilience and discouraging global partners from doing business with Russia.Trump also confirmed that he will meet President Vladimir Putin in Hungary. Before that, he is scheduled to meet Ukrainian President Volodymyr Zelenskyy at the White House on Friday.

## Army Chief Upendra Dwivedi Warns Pakistan, Says 'Operation Sindoor Was Just A Trailer'



Chief of Army Staff General Upendra Dwivedi delivered a firm message on terrorism, Pakistan's role, and India's evolving security environment, asserting that the swift 88-hour Operation Sindoor was "just a trailer." He warned that any country engaged in state-sponsored terrorism poses a serious threat to India, which remains committed to development and stability. Asserting full readiness, General Dwivedi said the Army is prepared to handle any future scenario. "If Pakistan gives a chance, we will teach it how to behave responsibly with a neighbouring nation," he said.General Dwivedi underlined that modern warfare has expanded across multiple domains. "We cannot say how long it will last. We have to ensure we have supplies to last long," he noted. He emphasised that any obstruction created for India will invite a decisive response. Reiterating India's long-standing position, he stated that "talks and terror can't go together," and India seeks only a peaceful and stable process, which it is willing to support.The Army Chief reiterated that India will act with equal determination against terrorists and those who support them. "We will treat terrorists and their sponsors alike. We will respond to those who encourage terrorists," he said. Affirming India's strategic confidence, he added that the nation is strong enough and "not scared of any blackmail attempts."General Dwivedi also addressed the situation along the India-China border, stating that major improvements have taken place over the past year. Leaders on both sides have held discussions, and several positive measures have been implemented since October 1 last year. Referring to the Defence Minister's visit, he recalled the message that the two countries must decide "whether the ice should melt or not." Both sides now recognise that enhanced dialogue will be beneficial.The Army Chief said Jammu and Kashmir is witnessing notable shifts, with people expressing a desire to travel across India and take advantage of wider opportunities. Many who had moved out earlier are now willing to return and contribute positively. "India too wants to strengthen its connection with the region," he added.Speaking about India's strengthening defence posture, General Dwivedi highlighted that the country's military capability and deterrence have been improving consistently. He pointed to major changes in Kashmir since August 5, 2019, including greater political clarity. Educational institutions have expanded rapidly, with the number of schools increasing by 21 per cent, and IITs, IIMs and colleges growing across the region.General Dwivedi also said terrorism in Jammu and Kashmir has significantly reduced. He confirmed that 31 militants and terrorists have been neutralised, of whom 21 were Pakistani. Despite the Pahalgam incident, the Amarnath Yatra saw a strong turnout. "Positive changes are taking place in Jammu and Kashmir. Stone pelting incidents have stopped entirely. The attraction toward India is growing and the fascination for Pakistan is fading," he added.

## Saudi Arabia Accident: List Of Indians Killed In The Incident Near Medina




A catastrophic road accident near Madinah has claimed the lives of at least 42 Indian nationals, most of whom were returning from the Umrah pilgrimage. The incident occurred when a bus carrying 43 passengers collided with a diesel tanker in the early hours of Monday near Mufrihat, approximately 160 kilometers from Madinah. According to preliminary reports, the bus burst into flames following the collision, leaving only one survivor. The victims are believed to be predominantly from Hyderabad, with Telangana Information Technology Minister D. Sridhar Babu confirming that at least 16 of the deceased hailed from the Bazarghat area of Mallepalli.The group had departed Hyderabad on November 9 and was en route back to Madinah after offering prayers in Mecca. Travel arrangements were reportedly made through Al Meena and Al Mecca Travels, based in Nampally.

- Abdul Mohammed
- Mohammed Moulana
- Sohail Mohammed
- Mastan Mohammed
- Parveen Begum
- Zakiya Begum
- Shoukat Begum
- Farheen Begum
- Zaheen Begum
- Mohammed Manzoor
- Mohammed Ali
- Ghousiya Begum


Several victims were reportedly members of extended families and small local groups performing Umrah together.Back in India, senior officials have initiated emergency protocols. The Telangana government is coordinating with the Consulate General of India in Jeddah and the Deputy Ambassador in Riyadh to verify identities and assess the number of state residents affected. The Ministry of External Affairs (MEA) has instructed the Resident Commissioner and Coordination Secretary in New Delhi to maintain continuous contact with Saudi authorities and facilitate support for grieving families, including repatriation of remains.The Indian Embassy in Jeddah has activated a 24x7 control room to assist families. The helpline number is 8002440003.A consolidated statement from the MEA is expected once confirmations are received from Saudi officials. Meanwhile, families across India await updates with growing concern as the scale of the tragedy unfolds.Meanwhile, Exter nal Affairs Minister S Jaishankar has expressed shock over the tragedy and said that the Indian government is giving full support to the families affected by the accident."Deeply shocked at the accident involving Indian nationals in Medina, Saudi Arabia. Our Embassy in Riyadh and Consulate in Jeddah are giving the fullest support to Indian nationals and families affected by this accident," the minister said in a post on X."Sincere condolences to the bereaved families. Pray for the speedy recovery of those injured," he added.

## Shocking: 42 Dead In Bus Accident, Many From Hyderabad



In a shocking development that is now being established, it is primarily heard that a horrifying bus accident that happened in Saudi Arabia has sadly killed 42 people. What makes this more relevant for Indian people is that many of these victims are from Hyderabad. Ac cor ding to the latest confirmed repo rts, a bus carrying Indian Umrah pilgrims collided head-on with a diesel tanker near the Mufarrahat area on the highway bet we en Mecca and Medina in Saudi Ar abia.The crash happened around 1:30 AM IST, resulting in a fire that engulfed the bus. At least 42 pilgrims are feared dead and more casualties could be reported correspondingly.It is sad to see such human loss and particularly so, considering that the majority of the victim are reportedly from Hyderabad, who had been travelling to Mecca for this pilgrimage.Hyderabad MP Asa duddin Owaisi expressed grief after a bus carrying Indian Umrah pilgrims met with an accident in Saudi Arabia. In a telephonic conversation with ANI, Owaisi said that he had contacted two Hyderabad-based travel agencies and shared the passengers' information with the Riyadh Embas sy.Telangana Chief Minister Revanth Reddy also expressed shock over the tragic bus accident in Saudi Arabia involving Indian pilgrims travelling from Mecca to Medina. A control room has been set up at the Secretariat to assist families of the victims.







# ఇండియాకు చేదు పరాభవం: సెమీ ఫైనల్లోకి పాకిస్తాన్



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025లో భాగంగా భారత్-ఏ, పాకిస్తాన్-ఏ జట్ల మధ్య ఆరో మ్యాచ్ జరిగింది. ఆదివారం ఖతార్ రాజధాని దోహాలోని వెస్ట్ ఎండ్ పార్క్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టు పాకిస్తాన్-ఏ చేతిలో ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్-ఏ 8 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది.టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా-ఏ జట్టు ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లోనే 136 పరుగులకే పరిమితమైంది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య 10 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుటయ్యాడు. ఆ తర్వాత వైభవ్ సూర్యవంశీ, నమన్ ధీర్ కలిసి రెండో వికెట్‌కు 49 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వైభవ్ సూర్యవంశీ తన అర్ధశతకాన్ని కొద్దిలో చేజార్చుకున్నాడు. వైభవ్ 45 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద లాంగ్-ఆన్‌లో క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. సూర్యవంశీ వికెట్ పడిన తర్వాత ఇండియా-ఏ పట్టు కోల్పోయింది. ఒక దశలో 101/3గా ఉన్న స్కోరు, చివరి ఏడు వికెట్లకు కేవలం 35 పరుగులు మాత్రమే జోడించి, 136 పరుగులకు ఆలౌట్ అయింది.ఒకానొక సమయంలో అంటే 10వ ఓవర్ ముగిసేసరికి, టీమ్ స్కోరు కేవలం రెండు వికెట్ల నష్టానికి 91 పరుగులుగా ఉంది. అయితే ఆ తర్వాత మిడిల్ ఆర్డర్ కుప్పకూలడంతో ఇండియా-ఏ తక్కువ స్కోరుకే ఆలౌట్ అయింది. పాకిస్తాన్-ఏ బౌలర్లలో షహీద్ అజీజ్ అద్భుతంగా రాణించాడు. అతను మూడు వికెట్లు తీసి ఇండియా-ఏ పతనంలో కీలక పాత్ర పోషించాడు.లక్ష్య ఛేదనలో పాకిస్తాన్-ఏ జట్టు దూకుడుగా ఆడింది. కేవలం రెండు వికెట్లు కోల్పోయి 14వ ఓవర్‌లోనే సులభంగా లక్ష్యాన్ని ఛేదించి సంచలన విజయం నమోదు చేసింది. పాకిస్తాన్-ఏ ఓపెనర్ మాజ్ సాదఖత్ అజేయ అర్ధశతకంతో విజృంభించడంతో ఇండియా-ఏ జట్టు 8 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూసింది. 137 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన పాకిస్తాన్-ఏ తరఫున ఓపెనర్ మాజ్ సాదఖత్ అద్భుతంగా రాణించాడు. అతను కేవలం 47 బంతుల్లోనే 79 పరుగులతో అజేయంగా నిలిచాడు. మాజ్ మెరుపు ఇన్నింగ్స్ కారణంగా పాకిస్తాన్ జట్టు లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలోనే ఛేదిం చింది.ఇండియా-ఏపై విజయం సాధించడంతో పాకిస్తాన్-ఏ జట్టు ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టోర్నమెంట్‌లో సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధించింది. మరోవైపు ఇండియా-ఏ జట్టు టోర్నమెంట్‌లో నిలబడాలంటే తమ తదుపరి మ్యాచ్‌లో తప్పనిసరిగా విజయం సాధించాలి.గ్రూప్-బి నుంచి రెండో సెమీ-ఫైనల్ స్థానం కోసం ప్రస్తుతం మూడు జట్లు పోటీపడుతున్నాయి. అవి ఇండి యా-ఏ, ఒమన్, యూఏఈ. ఇండియా-ఏ జట్టు నవంబర్ 18న ఒమన్‌తో కీలకమైన మ్యాచ్ ఆడనుంది. సెమీ-ఫైనల్స్‌కు చేరుకోవాలంటే ఇండియా-ఏకు ఇది తప్పక గెలవాల్సిన మ్యాచ్. ఈ మ్యాచ్ ఫలితం, అలాగే యూఏఈ ప్రదర్శన గ్రూప్-బి నుంచి రెండో అర్హత పొందే జట్టును నిర్ణయిస్తాయి.

# గిల్, సుందర్ ఔట్.. సౌతాఫ్రికాతో రెండో టెస్ట్ ఆడే భారత తుది జట్టు ఇదే!

సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను టీమిండియా అనూహ్య ఓటమితో ప్రారంభించింది. కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో పేలవ బ్యాటింగ్‌తో విజయవకాశాలను దెబ్బతీసుకుంది. మరోవైపు అద్భుత బౌలింగ్‌తో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో నిలిచింది.ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ గౌహతి వేదికగా నవంబర్ 22(శనివారం) నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేసుకోవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. మరోవైపు తొలి టెస్ట్ తరహాలోనే రెండో మ్యాచ్ గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి సరికొత్త చరిత్రను లిఖించాలని సౌతాఫ్రికా భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.రెండో టెస్ట్‌కు టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు జరిగే అవకాశం ఉంది. తొలి టెస్ట్‌లో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగిన టీమిండియాకు ఆశించిన ఫలితం దక్కలేదు. అంతేకాకుండా మెడనొప్పితో ఆసుపత్రిపాలైన శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్ ఆడటంపై సందేహం నెలకొంది. అతను పూర్తిగా కోలుకున్నా.. ముందస్తు చర్యల్లో భాగంగా విశ్రాంతి ఇవ్వనున్నారు. అతని స్థానంలో దేవదత్ పడిక్కల్ బరిలోకి దిగుతాడు.నాలుగో స్పిన్నర్‌గా జట్టులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్‌పై కూడా వేటు పడనుంది. ఆఫ్ స్పిన్నర్‌ను జట్టులో ఉంచాలనుకుంటే అక్షర్ పటేల్‌పై వేటు పడుతుంది. పేస్ ఆల్‌రౌండర్‌గా నితీష్ కుమార్ రెడ్డి రీఎంట్రీ ఇవ్వవచ్చు. నలుగురు స్పిన్నర్లతోనే ఆడాలనుకుంటే మాత్రం గిల్ స్థానంలో సాయి సుదర్శన్ రీఎంట్రీ ఇస్తాడు. రెండో టెస్ట్‌కు టీమిండియా సమతూకమైన పిచ్‌ను అడగవచ్చు. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే ఛాన్స్ లేదు.తొలి టెస్ట్‌లో విఫలమైన ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్ కూడా బ్యాటింగ్‌లో సత్తా చాటాలి. తొలి టెస్ట్‌లో బౌలర్లు మెరుగైన ప్రదర్శనే చేశారు. బ్యాటర్లే మెరుగవ్వాల్సి ఉంది. అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్‌పై ఫోకస్ పెట్టాల్సి ఉంది.యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్/వాషింగ్టన్ సుందర్, శుభ్‌మన్ గిల్/దేవదత్ పడిక్కల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్.

# 'అఖండ 2' మాస్ సాంగ్.. అంతకుమించి అనేలా..




'అఖండ 2' టీమ్ ప్రమోషన్ల జోరు పెంచింది. ఇప్పటికే విడుదలైన "అఖండ తాండవం" పాట డివోషనల్ వైబ్స్‌తో చార్ట్‌బస్టర్‌గా నిలవగా, ఇప్పుడు అభిమానులు అసలైన మాస్ ట్రీట్ కోసం ఎదురుచూస్తున్నారు. 'అఖండ'లో "జై బాలయ్య" పాట ఏ స్థాయిలో ఊగిపోయేలా చేసిందో తెలిసిందే. ఇప్పుడు ఆ పాటను మించిన డ్యాన్స్ నంబర్ 'అఖండ 2'లో ఉండబోతోందని ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది.సినిమా నుంచి రెండో సింగిల్‌గా "జాజికాయ జాజికాయ" పాటను నవంబర్ 18న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పాట ఔట్‌పుట్ అద్భుతంగా వచ్చిందని, ఈ మధ్య కాలంలో వచ్చిన మాస్ పాటలన్నింటికంటే ఇది హై లెవెల్‌లో ఉండబోతోందని సమాచారం. థమన్ మరోసారి తన మ్యూజిక్‌తో థియేటర్లు దద్దరిల్లేలా స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది.ఈ పాటకు సంబంధించిన పోస్టర్ కూడా ఈ అంచనాలను పెంచేసింది. స్టైలిష్ డ్రెస్ లో బాలకృష్ణ, ఆయన పక్కన హీరోయిన్ సంయుక్త గ్లామరస్ లుక్‌లో కనిపించారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, బాలయ్య మాస్ స్టెప్పులు ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అంటున్నారు. "జై బాలయ్య" పాటను మించిన ఊపు ఈ పాటలో ఉంటుందని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది.బోయపాటి శ్రీను సినిమాల్లో స్పెషల్ మాస్ సాంగ్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో తెలిసిందే. ఈసారి కూడా థమన్, బోయపాటి కలిసి ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ ఇచ్చేలా ఈ పాటను డిజైన్ చేశారట. "అదిరిపోయే మాస్ నంబర్"గా ప్రచారం జరుగుతున్న ఈ పాట కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ పాటపై ఉన్న నమ్మకంతోనే మేకర్స్ దీన్ని సింపుల్‌గా యూట్యూబ్‌లో కాకుండా, మాస్ సెంటర్ అయిన వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో గ్రాండ్ ఈవెంట్‌గా లాంచ్ చేస్తున్నారు. నవంబర్ 18న సాయంత్రం 5 గంటల నుంచి ఈ పాట వైరల్ అవుతుందని చెప్పవచ్చు."తాండవం" పాటతో అఘోరా విశ్వరూపం చూపించిన టీమ్, ఇప్పుడు "జాజికాయ"తో బాలయ్యలోని మాస్ ఎనర్జీని చూపించబోతోంది. డిసెంబర్ 5న రిలీజ్ కానున్న ఈ సినిమాకు, ఈ పాట మరో పెద్ద హైలైట్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఘట్టమనేని అబ్బాయి.. రవీనా టాండన్ అమ్మాయి..

RX 100, 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి. ఆయన ఇప్పుడు తన నాలుగో సినిమా %ూదీ%4 కోసం ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్ కొద్ది వారాల క్రితమే ప్రకటించినా, అసలు సస్పెన్స్ మాత్రం హీరో, హీరోయిన్ల గురించే నడిచింది. ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు తెరదించుతూ, టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ఇద్దరు క్రేజీ స్టార్ కిడ్స్‌ను మేకర్స్ అధికారికంగా పరిచయం చేశారు.ఈ సినిమాలో హీరోయిన్‌గా నేషనల్ సెన్సేషన్ రషా థడానీని స్వాగతిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈమె 90ల నాటి స్టార్ హీరోయిన్ రవీనా టాండన్, ప్రముఖ నార్త్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ థడానీల కుమార్తె. ఇప్పటికే 'ఆజాద్' అనే హిందీ చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన రషా, ఉయ్ అమ్మా పాటతో సోషల్ మీడియాను షేక్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో రషా ఒక బైక్‌పై చాలా స్టైలిష్, రగ్డ్ లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.ఇక ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతున్న హీరోది కూడా ఇండస్ట్రీలో చాలా పెద్ద బ్యాక్‌గ్రౌండ్. సూపర్ స్టార్ కృష్ణ గారి మనవడు, దివంగత రమేష్ బాబు గారి కుమారుడు అయిన జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. ఇలా ఘట్టమనేని మూడో తరం వారసుడు, రవీనా టాండన్ కూతురు కలిసి నటిస్తుండటం ఈ ప్రాజెక్ట్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది.దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రాన్ని తన మార్క్ స్టైల్‌లో ప్లాన్ చేశారు. ఇది ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీ అని కొండల నడుమ చాలా సహజంగా సాగుతుందని చిత్ర బృందం తెలిపింది. ముఖ్యంగా, తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలను చాలా బలంగా రాసుకునే అజయ్ భూపతి, ఈ సినిమాలో కూడా రషా థడానీ కోసం ఒక పవర్‌ఫుల్, ఇంటెన్స్ రోల్‌ను సిద్ధం చేశారని సమాచారం.ఈ భారీ డెబ్యూ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్‌లోని ఇద్దరు దిగ్గజ నిర్మాతల అండ దొరికింది. లెజెండరీ ప్రొడ్యూసర్ సి. అశ్విని దత్ (వైజయంతీ మూవీస్) ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, 'చందమామ కథలు' బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ కాంబినేషన్ చూస్తుంటే, ఇది డెబ్యూ సినిమా అయినా నిర్మాణ విలువలు ఏమాత్రం తగ్గకుండా భారీగా ఉండనున్నాయి.ఈ కొత్తతరం ప్రేమకథ రెగ్యులర్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. సినిమా అసలు టైటిల్‌ను, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇక స్టార్ కిడ్స్, స్టార్ డైరెక్టర్, స్టార్ ప్రొడ్యూసర్స్ కలయికలో వస్తున్న ఈ సినిమా రాబోయే అప్డేట్స్ తో ఎలాంటి హైప్ ని క్రియేట్ చేస్తుందో చూడాలి.




# ఆంధ్ర కింగ్ తాలూకా.. రామ్ కాన్ఫిడెన్స్ ఏ లెవెల్లో ఉందంటే..



'ఇస్మార్ట్ శంకర్' తర్వాత రామ్ పోతినేని నుంచి వస్తున్న ప్రతీ సినిమాపై అంచనాలు భారీగానే పెరుగుతున్నాయి. ఎందుకంటే అతను ప్రతీ సినిమాతో కొత్త తరహా ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేస్తున్నాడు. అందుకే ఈసారి ఆంధ్రా కింగ్ తాలుకా సినిమాపై కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. బడా హిట్స్ అందించిన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సినిమా కావడంతో, 'ఆంధ్ర కింగ్ తాలూకా'పై ట్రేడ్ వర్గాల్లో సైతం గట్టి బజ్ నడుస్తోంది.ఇది రొటీన్ మసాలా సినిమా కాదు, "బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్" (ఒక అభిమాని బయోపిక్) అనే కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమా ఔట్‌పుట్‌పై హీరో రామ్, నిర్మాతలు ఎంత నమ్మకంతో ఉన్నారంటే, ముందుగా ప్రకటించిన నవంబర్ 28కి బదులుగా, ఒక రోజు ముందే.. అంటే నవంబర్ 27నే సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే రామ్ ఫైనల్ కాపీ చూసుకున్నాడట. ఎక్కడ బోర్ కొట్టకుండా పర్ఫెక్ట్ టైమింగ్ లో సినిమా కొనసాగుతుందట. ఇక ఈసారి హిట్టు గ్యారెంటి అనే నమ్మకంతో రామ్ ఉన్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. కాన్ఫిడెంట్ వచ్చాకనే అనుకున్న డేట్ కంటే ముందుగానే సినిమాను రిలీజ్ చేయాలని డిసైడ్ అయ్యారట.ఈ నమ్మకానికి తగ్గట్టే, వివేక్ మెర్విన్ అందించిన పాటలు కూడా ఇప్పటికే చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. రామ్, మైత్రీ సంస్థల ఇంతటి నమ్మకానికి అసలు కారణం దర్శకుడు మహేష్ బాబు పి అని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఆయన రాసుకున్న ఈ అభిమాని బయోపిక్ కథ, భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా చాలా కొత్తగా ఉందట. దర్శకుడు మహేష్ బాబు ఈ యూనిక్ పాయింట్‌ను అద్భుతంగా డీల్ చేశారని, అందుకే రామ్ ఈ ప్రాజెక్ట్‌ను అంతగా నమ్మాడని తెలుస్తోంది.ఈ సినిమా కేవలం రామ్ ఇమేజ్‌పైనే కాకుండా, కథనంపై బలంగా ఆధారపడి ఉంటుందని సమాచారం. "ప్రేక్షకులు ఈ సినిమాలో తమను తాము చూసుకుంటారు" అని మైత్రీ మూవీ మేకర్స్ చెబుతుండటం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ వినూత్న కథకు కన్నడ స్టార్ ఉపేంద్ర లాంటి పవర్‌ఫుల్ యాక్టర్ కీలక పాత్రలో నటించడం సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించింది.సాంకేతికంగా కూడా ఈ సినిమాకు టాప్ టీమ్ పనిచేసింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ దీనికి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఇప్పటికే పాటలతో హైప్ తెచ్చిన టీమ్, నవంబర్ 18న కర్నూలులో భారీ ఎత్తున పబ్లిక్ ఈవెంట్ నిర్వహించి ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. ఏదేమైనా సరికొత్త కాన్సెప్ట్ లో నెవ్వర్ బిఫోర్ అనే కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలుకా మంచి హైప్ క్రియేట్ చేసుకుంటోంది. ఇక నవంబర్ 27న రాబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఎలాంటి కొత్త అనుభూతిని ఇస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM